




https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY








సంపుటి 10 | సంచిక 09 | కర్నూలు | శనివారం 01 ఫిబ్రవరి 2025

పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi


## టీడీపీ పోలిట్ బ్యూరో సమావేశంలో కీలక చర్చ..




(శ్రీచక్ర) సీఎం చంద్రబాబు అధ్యక్షతన టీడీపీ పోలిట్ బ్యూరో సమావేశం ప్రారంభమైంది. ఈ సమావేశంలో నామినేటెడ్ పోస్టులతో పాటు పలు అంశాలపై చర్చించారు. ఫిబ్రవరి నుంచి ఎమ్మెల్యేలతో పాటు పార్టీ నేతలు కూడా ప్రజల వద్దకు వెళ్లేలా కార్యచరణ చేపట్టారు. అమరావతి: ఏపీ సీఎం చంద్రబాబు అధ్యక్షతన టీడీపీ పోలిట్ బ్యూరో సమావేశం ఇవాళ(శుక్రవారం) జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. కోటి సభ్యత్వాల నమోదు, పార్టీ సంస్థాగత నిర్మాణంపై సమావేశంలో చర్చించారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు సంస్థాగత ఎన్నికలు మహానాడు లోపు నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నామని అన్నారు. పార్టీ అధ్యక్షుడు మినహా మిగతా ఎవరైన పార్టీ పదవులు మూడేళ్లకు మించి ఉండకూడదన్న అంశంపై పొలిట్ బ్యూరో ప్రతిపాదించే అవకాశం ఉంది. ఫిబ్రవరి నుంచి ఎమ్మెల్యేలతో పాటు పార్టీ నేతలు కూడా ప్రజల వద్దకు వెళ్లేలా కార్యచరణ చేపట్టనున్నారు. మిగిలిన నామినేటెడ్ పోస్టుల భర్తీపై ఈ సమావేశంలో చర్చించనున్నారు. ఈ సమావేశంలో నారా లోకేష్, అచ్చెన్నాయుడు, వంగలపూడి అనిత, కేఈ కృష్ణమూర్తి, అశోక్ గజపతిరాజు, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, అశోక్ బాబు, షరీఫ్, గుమ్మడి సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

## పేదలు, మధ్య తరగతిపై లక్ష్మీదేవి కరుణ చూపాలి: మోడీ



ఢిల్లీ: (శ్రీచక్ర) దేశంలోని పేదలు, మధ్య తరగతిపై లక్ష్మీదేవి కరుణ చూపాలని ప్రార్థిస్తున్నానని ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. లక్ష్మీదేవి మనకు సిద్ధి, బుద్ధిని ప్రసాదిస్తుంద న్నారు. పార్లమెంట్ బడ్జెట్ సమావే శాలు సందర్భంగా ఆవరణంలో పిఎం మోడీ మీడియాతో మాట్లాడా రు. సమావేశాల్లో చర్చలకు ప్రతిప క్షాలు సహకరిస్తాయని ఆశిస్తున్నా మని, ఈ సమావేశాల్లో కీలక బిల్లులు తీసుకరావడంతో పాటు అన్ని అంశాలపై చర్చ జరగాలన్నారు. వికసిత్ భారత్‌కు ఈ బడ్జెట్ ఊతమిస్తుందని మోడీ పేర్కొన్నారు. దేశ ప్రజల ఆశలు, ఆకాంలు నెరవేర్చేలా బడ్జెట్ ఉంటుందని, ఎన్ డిఎ 3.౦లో పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెడుతున్నామని, ఈ బడ్జెట్ ప్రజల్లో విశ్వాసం నింపడంతో పాటు యువతకు ప్రాధాన్యత ఇస్తుందని చెప్పారు. ఇన్నోవేషన్, ఇన్వెస్ట్‌మెంట్‌కు ప్రాధాన్యత ఇస్తున్నామని మోడీ స్పష్టం చేశారు. మూడోసారి ప్రజలు ఎన్డీయేకు పట్టం కట్టారని కొనియాడారు. ఈ పార్లమెంట్ సమావేశాల్లో చారిత్రక బిల్లులు ప్రవేశపెడుతున్నామన్నారు.

## భారత్‌ను మూడో అతిపెద్ద ఆర్థికశక్తిగా నిలుపుతాం: రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



ఢిల్లీ:(శ్రీచక్ర) ప్రపంచంలోనే భారత్‌ను మూడో ఆర్థిక శక్తిగా నిలపనున్నట్లు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తెలిపారు. దేశాభివృద్ధి ఫలాలు అందరికీ అందించడమే లక్ష్యమని అన్నారు. వన్ నేషన్.. వన్ ఎలక్షన్‌కు తమ ప్రభుత్వం కట్టుబడి ఉన్నట్లు రాష్ట్రపతి పేర్కొన్నారు. జనవరి 31న పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం అయ్యాయి. ఈ సందర్భంగా ఉభయసభలను ఉద్దేశిస్తూ పార్లమెంట్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగించారు. ఈ నేపథ్యంలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు పార్లమెంట్ ఉభయ సభలు నివాళులు అర్పించాయి. ప్రధానిగా ఆయన చేసిన సేవలను పార్లమెంట్ సాక్షిగా కొనియాడారు. మరోవైపు మహా కుంభమేళా తొక్కిసలాట ఘటనలో మృతులకు సైతం ఉభయ సభల సభ్యులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి ప్రసంగిస్తూ.. "బడ్జెట్-2025లో రైతులు, మహిళలు, పేదలు, యువతకు ప్రాధాన్యం ఇస్తున్నాం. మా ప్రభుత్వం మూడో టెర్మ్‌లో మూడు రెట్ల వేగంతో అభివృద్ధి దూసుకెళ్తోంది. దేశాభివృద్ధి ఫలాలు అందరికీ అందాలన్నదే మా లక్ష్యం. అందుకే వేగంగా నిర్ణయాలు తీసుకుని అమలు చేస్తున్నాం. 3 కోట్ల మంది పేద కుటుంబాలకు ఇళ్లు నిర్మిస్తున్నాం. పేద, మధ్యతరగతి ప్రజలకు హోమ్ లోన్ సబ్సిడీ ఇస్తున్నాం. 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటకు తెచ్చాం. రూ.70 వేల కోట్లతో గ్రామీణ రహదారులు అభివృద్ధి చేస్తున్నాం. ఉద్యోగుల కోసం 8వ వేతన సంఘాన్ని నియమించాం. వన్ నేషన్ - వన్ ఎలక్షన్ దిశగా అడుగులు వేస్తున్నాం. ట్యాక్స్ విధానాలను సరళీకరించాం. భారత్ త్వరలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారుతుంది. చట్ట సభల్లో మహిళలకు రిజర్వేషన్లతో గొప్ప ముందడుగు వేస్తున్నాం. 70 ఏళ్లు దాటిన 6 కోట్ల మందికి ఆరోగ్య బీమా కల్పిస్తున్నాం. యువతకు ఉద్యోగాల కల్పనపై ప్రత్యేక దృష్టి పెట్టాం. భారతీయులు అంతరిక్షంలో అడుగుపెట్టే రోజు దగ్గర్లోనే ఉంది. భారత మహిళలు ఒలింపిక్స్‌లో పతకాలు సాధిస్తున్నారు. విద్యా రంగంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది. భారత్‌ను గ్లోబల్ ఇన్నోవేషన్ పవర్ హౌస్‌గా మారుస్తాం. ఇండియా ఏఐ మిషన్‌ను ప్రారంభించాం. నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ ప్రారంభించాం. స్పోర్ట్స్ నుంచి స్పేస్ వరకూ భారత్ దూసుకుపోతోంది. ఎంఎస్ఎమ్ఈల కోసం క్రెడిట్ గ్యారెంటీ స్కీమ్ తీసుకొచ్చాం. ఇ-గవర్నెన్స్‌కు ప్రాధాన్యం ఇస్తున్నాం. ప్రపంచస్థాయి మౌలిక వసతులు కల్పిస్తున్నాం. పౌర విమానయాన రంగం అభివృద్ధి చెందుతోంది. పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయడానికి కృషి చేస్తున్నాం. పోలవరం నిర్మాణానికి ం ఎంచుతున్నాం. దేశ ఆర్థిక, సామాజిక, జాతీయ భద్రతకు పని చేస్తున్నాం. డిజిటల్ మోసాలు, సైబర్ క్రైమ్, డీప్ ఫేక్ పెనుముప్పుగా మారాయి. దళితులు, వెనకబడిన వర్గాలకు ప్రభుత్వ అభివృద్ధి ఫలాలు అందిస్తున్నాం.

## మహాశివరాత్రి ఏర్పాట్లపై సమీక్ష





శ్రీశైలం(శ్రీచక్ర) చరిత్ర సంస్కృతి, పురావస్తు శాస్త్ర పీఠం, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, శ్రీశైలప్రాంగణం పీఠాధిపతి మరియు బోధన, బోధనేతర సిబ్బంది శ్రీశైలదేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రీ ఎమ్.శ్రీనివాసరావుగారిని మర్యాదపూర్వకంగా కలసి వారికి విశ్వవిద్యాలయం 2025 సంవత్సర కాలెండర్లను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఈ.ఓ గారు శ్రీశైల ప్రాంగణంలో అమలులో ఉన్న కోర్సులు, గ్రంధాలయం మరియు విశ్వవిద్యాలయం పక్షాన శ్రీశైలమహాక్షేత్రంపై జరిగిన పరిశోధనలు, నిర్వహించిన సెమినార్లు, విశ్వవిద్యాలయ ఆచార్యులు, అధ్యాపకులచే వెలువడిన పరిశోధనా గ్రంధాలు మొదలైనవాటి గురించి ఆసక్తికరంగా అడిగి తెలుసుకున్నారు. అంతేకాక క్షేత్ర దర్శనానికి వచ్చే యాత్రీక, భక్త సందర్శకులందరికి దేవాలయపరమైన నిర్మాణ విశేషాలు, ఆధ్యాత్మిక సమాచారం తెలుపడానికి "గైడ్" లను ఏర్పాటు కూడా చర్చించారు. (డా.ఎమ్ .శ్రీనివాసరావు పీఠాధి పతి, డా.డి.విశ్వ నాథ శాస్త్రి, ప్రొఫెసర్, డా.పి.మురళీ ధర రెడ్డి. మ్యూజియం కన్సర్వేటర్, సి.రమేశ్ బాబు జూని యర్ అసిస్టెంట్, ఇన్ స్పెక్టర్ మొదలై నవారు విశ్వవిద్యాలయం పక్షాన ఈ.ఓగారిని కలిశారు.)



## ఉద్యోగాలే ఉద్యోగాలు.. యువతకు ఏపీ ప్రభుత్వం బంపర్ బొనాంజా



అమరావతి, జనవరి 31(శ్రీచక్ర) : డీఎస్సీ నోటిఫికేషన్‌పై మంత్రి నారా లోకేష్ కీలక ప్రకటన చేశారు. శుక్రవారం పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో లోకేష్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగియగానే డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు తెలిపారు. మార్చిలో ప్రక్రియ ప్రారంభించి విద్యాసంవత్సరం ప్రారంభంలోనే టీచర్ల భర్తీ పూర్తి చేస్తామన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనూ, నవ్యాంధ్రలోనూ 80 శాతంపైగా టీచర్ల నియామకం చేసింది తెలుగుదేశం ప్రభుత్వమే అని చెప్పుకొచ్చారు. ఉపాధ్యాయ సంఘాలతో నిత్యం సంప్రదింపులు జరుపుతూ ప్రజాస్వామ్య స్వేచ్ఛ కల్పిస్తున్నామన్నారు. ప్రభుత్వం తీసుకునే ప్రతీ నిర్ణయంలోనూ టీచర్ల అభిప్రాయ సేకరణ ఉంటోందన్నారు. ప్రతీ శుక్రవారం కమిషనర్ ఉపాధ్యాయులకు వారి సమస్యలపై అందుబాటులో ఉంటున్నారని.. తాను కలుస్తున్నట్లు తెలిపారు. టీచర్ల బదిలీ పారదర్శకంగా ఉండేందుకు ట్రాన్స్ఫర్ యాక్ట్ తీసుకొస్తున్నామన్నారు. విద్యా వ్యవస్థ అంటే అనాలోచిత నిర్ణయాలు తీసుకునే వ్యవస్థ కాదని నిరూపిస్తున్నామని.. అందులో భాగస్వామ్యులైన వారందరితో చర్చించాకే నిర్ణయం తీసుకుంటూ ప్రజాస్వామ్య విలువలు చాటుతున్నామని మంత్రి వెల్లడించారు. జగన్ ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు 3 వేలు కోట్లు పెట్టి దిగిపోయారని విమర్శించారు. "మేము మా విడతగా రూ.800 కోట్లు చెల్లింపులు చేశాం. జగన్ పెట్టిన జగన్ ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలపై వైసీపీ నేతలు ఆందోళనలు చేయటం విడ్డూరంగా ఉంది" అని మండిపడ్డారు. జగన్ రైతులకు పెట్టిన ధాన్యం బకాయిలు, పెండింగ్ బిల్లులు, ఉద్యోగుల బకాయిలు అన్నీ తామే తీరుస్తున్నామన్నారు. అలాగే జగన్ పెట్టిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు తీర్చేది కూడా తామే అని స్పష్టం చేశారు. విద్యా వ్యవస్థలో విద్యార్థులు, ఉపాధ్యాయుల వివరాలను వైసీపీ ప్రభుత్వం గందరగోళం చేసిందని వ్యాఖ్యలు చేశారు. విద్యార్థుల సంఖ్య ఖచ్చితత్వాన్ని తెలుసుకునేందుకు అపార్ కార్డ్ విధానం తెస్తున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల డ్రాప్ ఔట్స్ నివారణకు ప్రత్యేక వ్యవస్థ తీసుకొస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. నాయకులు, పార్టీ శ్రేణులు ఎదుగుదల కోసం ఒకే పదవిలో మూడు సార్లు కంటే ఎక్కువ ఉండకూడదనే ప్రతిపాదన తెచ్చానన్నారు. దీనిపై విస్తృత చర్చ తర్వాత పార్టీ నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. గ్రామ స్థాయి నాయకుడు మండల స్థాయికి, మండలి స్థాయి వాళ్లు నియోజకవర్గ స్థాయికి, అక్కడి నుంచి జిల్లా స్థాయికి ఎదిగేందుకు ఈ విధానం ఉపయోగపడుతుందన్నారు. ఎంతో గొప్పదని చెప్పుకొచ్చారు. అధినేత మినహా ఈ విధానం తనతో సహా అందరికీ వర్తింప చేస్తేనే కొత్తతరం రాజకీయాల్లోకి వస్తుందన్నారు. 40 ఏళ్లుగా పార్టీ పటిష్ఠంగా పనిచేస్తోందంటే అందుకు కారణం ఎన్టీఆర్ వేసిన బలమైన పునాదే అని అన్నారు. పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో పోలీసుల అత్యుత్సాహంపై నారా లోకేష్ అసహనం వ్యక్తం చేశారు. పార్టీ కార్యాలయంలో పోలీసులు ఎందుకు అధికారులను ప్రశ్నించారు. పార్టీ కార్యాలయంలో జరిగే పొలిట్ బ్యూరో సమావేశానికి ఇంతమంది పోలీసులు అడిగారు.

## దివంగత ముఖ్యమంత్రి జయ ఆస్తులు తమిళనాడుకే

### మొత్తం విలువ రూ.4,000 కోట్లు పైమాటే

చెన్నై, జనవరి 31 (శ్రీచక్ర): : బెంగళూరు దివంగత ముఖ్యమంత్రి జె. జయలలిత ఆస్తిని తమిళ నాడు ప్రభుత్వానికి అప్పగించేందుకు బెంగళూరులోని ప్రత్యేక న్యాయస్థానం చర్యలు చేపట్టింది. ఫిబ్రవరి 14, 15వ తేదీల్లో వాటిని అప్పగించాలని ప్రత్యేక న్యాయస్థానంలో న్యాయమూర్తి హెచ్.ఎ. మోహన్ అధికారులను ఆదేశించారు. జయలలితకు చెందిన 1,562 ఎకరాల భూమికి సంబంధించిన పత్రాలు, 27 కిలోల బంగారు, వజ్రాభరణాలు, పది వేలకుపైగా చీరలు, 750కి పైగా జతల చెప్పులు, గడియారాలు, ఇతర వస్తువులను కర్ణాటక ప్రభుత్వం అప్పగించనుంది. ఈ ఆస్తులు, వస్తువులు తమకు చెందాలంటూ జయలలిత వారసులుగా చెబుతున్న జె.దీపక్, జె.దీప వేసుకున్న అర్జీని ఇటీవలే కర్ణాటక హైకోర్టు కొట్టివేసిన విషయం తెలిసిందే. సుమారు దశాబ్దం క్రితం తమిళనాడు ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న సమయంలో ఈ ఆస్తుల విలువ రూ. 913 కోట్లు అని పేర్కొంది. ప్రస్తుతం వాటి మార్కెట్ విలువ రూ. 4,000 కోట్లకుపైగా ఉండవచ్చని అంచనా.



శ్రీచక్ర
SREECHAKRA TELUGU DAILY



# సంపాదకీయం

## ఈ సారైనా సామాన్యుడికి పెద్ద పీట వేస్తారా

2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ఫిబ్రవరి 1న బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. దీనికి సంబంధించి ఇప్పటికే కసరత్తు పూర్తయింది. హల్వా వండే కార్యక్రమం కూడా పూర్తి కావడంతో.. దేశవ్యాప్తంగా ఫిబ్రవరి ఒకటో తేదీన నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టబోయే బడ్జెట్ గురించే సర్వత్రా ఆసక్తి నెలకొంది. బడ్జెట్ విషయంలో చాలావరకు మనకు తెలియని పదాలే ఉంటాయి. అయితే ఇందులో బ్లాక్ బడ్జెట్ అనేది ప్రత్యేకంగా ఉంటుంది.. ఇది దేశ ఆర్థిక పరిస్థితిని తీవ్రంగా ప్రభావితం చేయగలదు.. 1971 లో భారత్- పాకిస్తాన్ మధ్య యుద్ధం జరిగినప్పుడు.. దేశ ఆర్థిక రంగం తీవ్రమైన ఒడిదుడుకులు ఎదుర్కొంది. ఆ సమయంలో దేశ ఖజానా తీవ్రంగా ప్రభావితమైంది. అదే సమయంలో కరువు, ఇతర ప్రకృతి వైపరీత్యాలు దేశాన్ని తీవ్రంగా ప్రభావితం చేశాయి. వ్యవసాయ ఉత్పత్తులు కూడా క్షీణించాయి. పంటల కొరత తీవ్రంగా ఉండడంతో ఆహార ధాన్యాలు ఉత్పత్తి దారుణంగా పడిపోయింది. ఫలితంగా దేశాన్ని కరువు, ఆకలి ఇబ్బంది పెట్టాయి. భారత ఆర్థిక వ్యవస్థపై ఇవి తీవ్రంగా ఒత్తిడి తీసుకొచ్చాయి. నాటి ఆర్థిక శాఖ మంత్రి యశ్వంతరావు బి. చవాన్ 1973-74 కాలంలో ఆర్థిక బడ్జెట్ ప్రవేశపెట్టారు. నాటి బడ్జెట్లో 550 కోట్ల ఆర్థిక లోటు గురించి ఆయన ప్రకటించారు. దీంతో దేశ ఆర్థిక పరిస్థితి మరింత అనిశ్చితంగా ఉందని నాడు అందరికీ అర్థమయిపోయింది. 550 కోట్ల లోటు బడ్జెట్ అంటే ఆ రోజుల్లో చాలా పెద్దదని ఇప్పటి ఆర్థిక నిపుణులు చెబుతుంటారు. నాడు బడ్జెట్ ప్రవేశ పెట్టుకుంటూ చవాన్ కీలక వ్యాఖ్యలు చేశారు.." కరువు, ప్రకృతి వైపరీత్యం, యుద్ధం వల్ల దేశ ఆర్థిక పరిస్థితి దిగజారింది. కరువు కారణంగా దేశంలో ఆహార ధాన్యాలు ఉత్పత్తి తగ్గిపోయింది. తద్వారా బడ్జెట్ లోటు పెరిగింది. కరువు, ద్రవ్యలోటు వల్ల దేశ ఆర్థిక విధానాలు ఎదుర్కొన్నాయి. ఈ బడ్జెట్లో అందువల్లే ప్రభుత్వం కొన్ని నిర్ణయాలు తీసుకుంది.. బొగ్గు గనులు, బీమా కంపెనీలు, ఇండియన్ కాపర్ కార్పొరేషన్ వంటి కీలక రంగాలను జాతీయాకరణ పరిధిలోకి తీసుకొస్తున్నాం. దీనికోసం 56 కోట్లు కేటాయిస్తున్నామని" చవాన్ వెల్లడించారు.. నాడు బొగ్గు గనులను జాతీయం చేయడం వల్ల దేశంలో కిందన రంగం అభివృద్ధి చెందింది.. ఆ నిర్ణయం దేశ ఆర్థిక స్థితిపై తీవ్రమైన ప్రభావం చూపించాయి.. నాడు ప్రధానమంత్రిగా ఉన్న ఇందిరాగాంధీ ఈ బడ్జెట్ ను బ్లాక్ బడ్జెట్ గా పేర్కొన్నారు. నాడు తీసుకున్న నిర్ణయాలు, ప్రణాళికలు దేశ అభివృద్ధిపై ప్రభావం చూపించాయి. అనిశ్చితి నుంచి.. పెట్టుబడులను కోల్పోయే భయం నుంచి.. వృద్ధి తగ్గడం నుంచి ఉపశమనం కల్పించాయి. ఆ తర్వాత ప్రభుత్వం ఖర్చులను పూర్తిగా తగ్గించుకు. ఆర్థిక క్రమశిక్షణను పాటించింది. ఫలితంగా దేశంలో తాత్కాలిక పేదరికాన్ని తగ్గించడానికి నాటి బడ్జెట్ ఒక సంజీవని లాగా పని చేసింది. ఇక 2025లో బడ్జెట్ గురించి రకరకాల ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఆర్థిక విధానాలు, ప్రణాళికలపై ప్రభుత్వం మరింత లోతుగా వెళుతున్నట్టు తెలుస్తోంది. ఫిబ్రవరి 1న కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ బడ్జెట్ ప్రవేశపెడతారు.. బడ్జెట్ కోసం ఇప్పటికే వివిధ రంగాల నుంచి, పరిశ్రమల అధిపతుల నుంచి ప్రభుత్వం ప్రతిపాదనలను స్వీకరించింది.. అయితే ఈసారి బడ్జెట్లో పన్ను మినహాయింపు, చైనా నుంచి వచ్చే వస్తువులపై విధించే సుంకాలే ప్రధాన అంశాలుగా ఉంటాయని తెలుస్తోంది. 2020 నాటి బడ్జెట్లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన కొత్త పన్ను విధానం ద్వారా పన్ను రేట్లను తగ్గించారు. అందులో చాలా మినహాయింపులు ఇచ్చారు. దీంతో పన్నుల ప్రక్రియను సులభతరం చేశారు. సంప్రదాయ పన్ను ప్రయోజనాలను వదులు కోవడానికి సిద్ధంగా ఉన్న వారికి స్వల్ప పన్ను రేట్లు ఇస్తామని వాగ్దానం చేశారు. దీంతో ప్రత్యామ్నాయంగా ఆరు శ్లాబ్లతో కూడిన పన్ను విధానాన్ని తీసుకు వచ్చారు. అయితే 2021, 2022 బడ్జెట్లో కొత్త పన్ను విధానం అమలు చేయలేదు. కానీ 2023 బడ్జెట్లో గణనీయమైన మార్పులను తీసుకు వచ్చారు. ఇక 2024 బడ్జెట్లో మాత్రం ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. మరి ముఖ్యంగా జీతం తీసుకునే ఉద్యోగులు, పెన్షనర్లకు లబ్ధి చేకూర్చారు. దీంతో స్టాండర్డ్ డిడక్షన్ రూ. 75,000కి పెంచారు. అలాగే ప్రైవేట్ రంగంలో పని చేసే ఉద్యోగులు.. నేషనల్ పెన్షన్ సిస్టమ్లో పెట్టుబడుల కోసం వారి ప్రాథమిక జీతంలో 14% వరకు తగ్గింపునకు అర్హులుగా నిర్ణయించారు. అయితే 2025లోఇంకా సరళతరమైన పన్నువిధానాన్ని తీసుకొస్తారన్న అంచనాతో పాటు గంపెడాశతో ఉన్నారు ఉద్యోగులు. మామూలుగా వేతన జీవుల వెతలు తీరాలంటే.. ప్రస్తుత స్లాబ్ విధానంలో కొన్ని మార్పులు చేయాలని కోరుతున్నారు. రూ. 10లక్షల లోపు ఆదాయం ఉన్న వారికి టాక్స్ లేకుండా.. రూ. 10లక్షలకు పైన ఉన్నవారికి ి 20శాతం.. డిమాండ్.ఐటీ ఫైల్ చేసినవాళ్ల లెక్కలు చూస్తే.. అయింది. గతేడాది 7కోట్ల 53లక్షలమంది ఐటీ రిటర్న్ ఫైల్ చేశారు. ఐటీ ఫైల్ చేసిన వాళ్లు డబుల్ అయితే.. ప్రభుత్వానికి టాక్స్ రూపంలో వచ్చే ఆదాయం నాలుగు రెట్లు పెరిగింది. 2019-20కాలంలో రూ. 4లక్షల95వేల 654కోట్లు మాత్రమే ఉండేది. అయితే కేంద్రం తీసుకొచ్చిన కొత్త పన్ను విధానం.. ఉద్యోగుల్లో కలిగిన అవేర్నెస్ కారణంగా తర్వాత ఏడాది నుంచి ఇన్కం టాక్స్ రెవెన్యూ పెరుగుతూ వచ్చింది.

# పంచ గ్రామాలకు శాశ్వత పరిష్కారం

విశాఖపట్టణం, జనవరి 31 (శ్రీచక్ర) ఎంతో కాలం నుండి అపరిష్కృతంగా ఉన్న సింహాచలం పంచ గ్రామాల సమస్యకు సంబంధించి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. పంచగ్రామాల్లో సింహాచలం భూముల్లో ఉన్న 12,149 ఇళ్లను క్రమబద్ధీకరించేందుకు ప్రభుత్వం నిర్ణయం అమోదం తెలిపింది. ఇందుకు ప్రత్యామ్నయంగా దాదాపు రూ.5,300 కోట్ల విలువ చేసే 610 ఎకరాల ప్రభుత్వ భూమిని సింహాచల దేవస్థానానికి ఇచ్చేందుకు ప్రభుత్వం సంసిద్ధత వ్యక్తం చేసినట్టు రెవిన్యూ మంత్రి తెలిపారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి సింహచల దేవ స్థానం అనువంశిక ధర్మకర్త పూసపాటి అశోక్ గజపతిరాజు కూడా ఆమోదం తెలిపారు. ఈ సమస్యకు సంబందించి గతంలో ప్రభుత్వం జారీ చేసిన జి.ఓ.పై పలువురు కోర్టుకు వెళ్లారు. ప్రస్తుతం కోర్టులో ఉన్న ఆ కేసులను కూడా పరిష్కరించేందుకు ప్రభుత్వం త్వరలోనే చర్యలు చేపడుతుందని మంత్రి వివరించారు. 2014-19 మధ్య కాలంలో ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడుఅక్రమ నిర్మాణాలను క్రమబద్ధీకరించేందుకు జి.ఓ.నెం. 338, 296 లను జారీ చేశామని ఈ జీవోల కింద విశాఖలో 70 వేల మంది క్రమబద్ధీకరణ కోసం దరఖాస్తు చేసుకున్నట్టు మంత్రి వివరించారు. జి.ఓల ప్రకారం రెండేళ్ల కాల వ్యవధిలో ఆ భూములపై లబ్ధిదారులకు అన్ని హక్కులు దక్కేలా కన్వేయన్సు డీడ్ కూడా ఇవ్వాలని నిర్ణయించారు. గత ప్రభుత్వం ఆ జి.ఓలను పట్టించుకోకుండా లబ్దిదారులకు న్యాయం చేసే విధంగా స్పందించ లేదని, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలని స్థానిక శాసన సభ్యులు ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేయడంతో ఆయన సానుకూలంగా స్పందించారని మంత్రి వివరించారు. జి.ఓ.ను 2017లో జారీ చేసిన నేపథ్యంలో అప్పటి నుండే ఈ భూములను క్రమబద్ధీకరించాలని, అప్పటి నుండి రెండేళ్ల కాలవ్యవధి పూర్తి అయిన వాటికి కన్వేయన్సు డీడ్లను కూడా జారీచేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. అదే విధంగా రైతులు సాగు చేసుకునే భూములు, కొన్ని కాళీ స్థలాలకు సంబందించి కోర్టులో పలు కేసులు ఉన్నందున, వాటిని కూడా పరిష్కరించరించేందుకు దశల వారీగా ప్రభుత్వం చర్యలు చేపట్టనున్నట్లు మంత్రి తెలిపారు. అర్బన్ ల్యాండ్ సీలింగ్లో అదనపు భూములు ఏవైనా ఆక్రమణకు గురైనా, వాటిని పి.ఓ.టి. చట్టం ప్రకారం పదేళ్ల కాల వ్యవధిలో అలియనేట్ చేయాల్సి ఉందని, అయితే అటు వంటి భూములకు కూడా రెండేళ్ల కాలవ్యవధిలోనే కన్వేయన్సు డీడ్లను ఇచ్చేందుకు ఈ సమావేశంలో ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. గాజువాక ఇనాం భూముల క్రమబద్ధీకరణకు సంబందించి తమ ప్రభుత్వం 2018లో జి.ఓ.నెం.301 ను జారీచేయగా ఆ జి.ఓ. ప్రకారం దాదాపు 7 వేల మంది దరఖాస్తు చేసుకున్నారని, ఈ ప్రక్రియ కూడా పూర్తి కాకుండా అపరిష్కృతంగా ఉన్నందున, తిరిగి ఆ జి.ఓ.ను కూడా సవరించి నూతన మార్గదర్శకాలతో నూతన జి.ఓ.ను జారీ చేయనున్నట్లు మంత్రి తెలిపారు. సింహాచలం దేవస్థానం భూమి సుమారు 420 ఎకరాలు ఆక్రమణకు గురై వాటిలో దాదాపు 12,149 ఇళ్లను నిర్మించుకున్నారని పల్లా శ్రీనివాసరావు చెప్పారు. ఆ ఇళ్లను క్రమబద్ధీకరించేందుకు గతంలో తమ ప్రభుత్వం జి.ఓ.నెం.229 నూ జారీ చేస్తూ 420 ఎకరాల ప్రభుత్వ భూమిని మరో చోట ఇచ్చేందుకు, క్రమబద్ధీకరణ క్రింద వచ్చే ఫీజును కూడా దేవస్థానానికి ఇచ్చేందుకు నిర్ణయించారని చెప్పారు. ఆక్రమణకు గురైన దేవస్థానం భూమి విలువకు తగిన భూమిని ఇవ్వాలని కోరుతూ కొంత మంది కోర్టుకు వెళ్లారని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయం మేరకు 420 ఎకరాలకు బదులుగా 610 ఎకరాలు (సమాన రిజిస్ట్రేషన్ విలువతో) సింహాచలం దేవస్థానానికి బదలాయించాలని నిర్ణయం తీసుకున్నట్టు చెప్పారు. దీని రిజిస్ట్రేషన్ విలువ దాదాపు రూ.5,300 కోట్ల వరకూ ఉందన్నారు. పెదగంట్యాడ, గాజువాక, గొల్లలపాలెం తదితర ప్రాంతాల్లో సింహాచలం దేవస్థానానికి 610 ఎకరాల భూమి ఇస్తున్నామన్నారు. దేవస్థానానికి అవసరమైన చందనం చెట్లను పెంచుకునేందుకు అవకాశం ఉన్న చోట భూమి ఇస్తున్నామన్నారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ కోర్టులో కౌంటరు ఫైల్ చేయనున్నట్లు ఆయన తెలిపారు. రెండు మూడు మాసాల్లో ఈ సమస్యకు ఒక పరిష్కార మార్గం దొరుకుతుందనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. గాజువాకలో ఇనాం భూమిని క్రమబద్ధికరించేందుకు కూడా నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. ఈ భూముల క్రమ బద్ధీకరణకు సంబందించి 2015-16 సంవత్సరంలో జి.ఓ. నెం. 301 ను జారీ చేయడం జరిగిందని, దాని కట్ ఆఫ్ తేదీ 2017 తో ముగిసిందన్నారు. అయితే ఆ కట్ ఆఫ్ తేదీని 31.12.2023 వరకూ పొడిగస్తూ నూతన జి.ఓ. ఇచ్చేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. ఇందు వల్ల మరో ఆరు వేల మందికి లబ్ధి చేకూరే అవకాశం ఉందన్నారు.

# ప్రకాశంపై పవన్ గురి...

ఒంగోలు, జనవరి 31,(శ్రీచక్ర) )ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రూటే సపరేట్. రాజకీయాల్లోకి అడుగిడిన సమయం నుండి, ఇంతింతై వటుడింతై అన్న చందంగా పార్టీ అధ్యక్షుడి హోదా నుండి డిప్యూటీ సీఎంగా భాద్యతలు చేపట్టారు. పార్టీ విజయానికి అండగా నిలిచిన జనసేన క్యాడర్ ను మరింతగా బలోపేతం చేసేలా ఇటీవల పవన్ పావులు కదుపుతున్నారు. అందుకే జనసేన పార్టీ క్యాడర్ తో కూడ పవన్ తరచూ టచ్ లో ఉంటున్నారట. అయితే పవన్ కన్ను ప్రకాశం జిల్లాపై పడిందని తాజా పరిస్థితులను చూస్తే అర్థమవుతుంది. వైసీపీకి టాటా చెప్పిన మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి జనసేనలో చేరిన విషయం తెలిసిందే. వైసీపీ హయాంలో మంత్రిగా కూడ బాలినేని భాద్యతలు నిర్వహించారు. జగన్ కుటుంబానికి సమీప బంధువైన బాలినేని చేరికతో, ప్రకాశంలో వైసీపీకి బిగ్ షాక్ తగిలింది. అయితే బాలినేని వెళ్లిన వెంటనే, దిద్దుబాటు చర్యల్లో భాగంగా జగన్ కూడ, జిల్లా వైసీపీ అధ్యక్ష బరిలోకి దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ రెడ్డిని రంగంలోకి దింపారు. కానీ జనసేనలో చేరిన బాలినేనికి పవన్ కళ్యాణ్ అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారు. మొన్నటి వరకు భాలినేనికి ఎమ్మెల్సీ దక్కనున్నట్లు ప్రచారం కూడ సాగింది. ఈ ప్రచారంపై బాలినేని క్లారిటీ కూడ ఇచ్చారు. తమ అధినేత పవన్ చెప్పినట్లుగా వింటానని, పార్టీ కార్యకర్తగా పని చేసేందుకు కూడ తాను సిద్ధమన్నారు. ఇక్కడి వరకు ఓకే గానీ ఇటీవల ప్రకాశం జిల్లాలో జనసేనలోకి భారీ చేరికలు ఉన్నట్లు జోరుగా ప్రచారం సాగుతోంది. ఇటీవల పవన్ కళ్యాణ్ ను బాలినేని కలిసిన సమయంలో పార్టీ చేరికల గురించి పెద్ద చర్చ సాగిందట. ఫిబ్రవరి 5న ఒంగోలులో భారీ బహిరంగ సభ నిర్వహించేందుకు సిద్ధమైన బాలినేనికి, తాను కచ్చితంగా బహిరంగ సభలో పాల్గొంటానని పవన్ హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది. పార్టీపరమైన కార్యక్రమం కావడంతో బాలినేని కూడా తన బలాన్ని నిరూపించుకునేందుకు ఈ అవకాశాన్ని ఉపయోగించుకుంటారని రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం. అయితే ఇప్పటికే భారీ చేరికలకు బాలినేని స్కెచ్ వేసి సక్సెస్ అయ్యారని, ఇక బహిరంగ సభ జరగడమే తరువాయి అంటూ ప్రకాశం జిల్లాలో చర్చలు ఊపందుకున్నాయి. ఈ చేరికలు ఏ పార్టీ నుండి ఉంటాయన్నది ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది. ఏదిఏమైనా జిల్లాలో జనసేన క్యాడర్ ను బలోపేతం చేసుకోవాలన్న లక్ష్యంతో.. పవన్ కన్ను ప్రకాశం జిల్లాపై పడిందని పొలిటికల్ టాక్ నడుస్తోంది. అయితే పవన్ ప్రకాశం పర్యటన గురించి అధికారిక ప్రకటన విడుదల కావాల్సి ఉంది.

# అధికార లాంఛనాలతో పోలీసు డాగ్ 'వీనా'కు అంత్యక్రియలు

### జిల్లా ఎస్పీ వకుల్ జిందల్

విజయనగరం పోలీసు డాగ్ వీనా (12సం.లు) మృతి చెందినదని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. చివరి శ్వాస వరకు స్నిఫర్ డాగ్ గా వీనా జిల్లా పోలీసుశాఖకు ఎనలేని సేవలందించింది. జిల్లాకు వచ్చే ముఖ్య వ్యక్తుల భద్రతకు చేపట్టే చర్యల్లో ఎప్పుడూ డూ ముందుదేదని అయన అన్నారు. జిల్లా పోలీసుశాఖలో స్నిఫర్ డాగ్ గా విశేషమైన సేవలందించి, మృతి చెందిన పోలీసు డాగ్ 'వీనా'కు అధికార లాంఛనాలతో అయ్యన్నపేట శ్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహించినట్లుగా జిల్లా ఎస్పీతెలిపారు. 2014 సం.లో ఫిమేల్ స్నిఫర్ డాగ్ గా 'వీనా' ఇంటిలిజెన్సు విభాగంలో శిక్షణ పూర్తి చేసుకొని జిల్లాకు వచ్చినట్లుగా జిల్లా ఎస్పీ తెలిపారు. శిక్షణ సమయంలో 'వీనా'కు వెంకటరావు అనే ఎఆర్ కానిస్టేబులు హ్యాండలర్ గావ్యవహరించే వారని, ఆయన 2021లో మరణించడంతో 'వీనా' బాధ్యతలను మరో ఎఆర్ కానిస్టేబులు ఎన్.శ్రీనివాసరావు (జానీ)కి అప్పగించామన్నారు. డాగ్ వీనా తన చివరి శ్వాస వరకు జిల్లా పోలీసుశాఖకు సేవలందించిందన్నారు. జిల్లాకు ముఖ్య వ్యక్తులు విచ్చేసే సమయంలో వారి భద్రత కొరకు బాంబ్ స్క్వాడ్ మరియు డాగ్ స్క్వాడ్ చేపట్టే ముందస్తు భద్రత చర్యల్లో చురుకుగా పాల్గొని, ఎక్సప్లోజివ్స్ ను గుర్తించేందుకు తనిఖీలు నిర్వహించేదన్నారు. అదే విధంగా పోలీసు పరేడ్ గ్రౌండులో నిర్వహించే గణతంత్ర, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొనే ముఖ్య అతిధులకు పుష్ప గుచ్ఛాలనుఅందించడంలో నేర్పుగా వ్యవహరించేదన్నారు. పోలీసు డ్యూటీ మీట్స్ లోను ఏజన్సీ ప్రాంతాల్లో మావోయిస్టులుపాతిపెట్టిన ల్యాండు మైన్స్, ఎక్స్ప్లోజివ్ వస్తువులను గుర్తించుటలో చురుకుగా వ్యవహరించి, పోలీసుల మన్ననలు పొందిందన్నారు. డాగ్ వీనాకు వైద్య పరీక్షలు నిర్వహించి, వృద్ధాప్యంతోనే మృతి చెందినట్లుగా వెటర్నరీ డాక్టరు ధర్మారావు నిర్ధారించారని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.

# పొట్టిగారిపల్లి లో లేగ దూడల కార్యక్రమం మహోత్సవం

బద్వేలు (శ్రీచక్ర) ,కడప జిల్లా బద్వేల్ మండల పరిధిలోని పొట్టిగారిపల్లి గ్రామంలో శుక్రవారం న రాష్ట్రీయ గోకుల్ మిషన్ ఆంధ్రప్రదేశ్ పశుసంవర్ధక శాఖ,ఆంధ్ర ప్రదేశ్ పశుగణాభివృద్ధిసంస్థ ఆధ్వర్యంలో జాతీయ కృత్రిమ గర్భదారణ ద్వారా పుట్టిన లేగ దూడల ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమములో 37 కృత్రిమ గర్భదారణ ద్వారా పుట్టిన దూడలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో దూడలను పరిశీలించి ఆరోగ్యవంతంగా ఉండే మొదటి బహుమతి రెండో బహుమతి మూడో బహుమతి దూడల యజమానులకు అందజేశారు అదేవిధంగా

ఈ కార్యక్రమంలో పాల్గొన్న మిగతా రైతులకు కూడా బహుమతులతో ప్రోత్సహించారు ఈ కార్యక్రమంలో డాక్టర్ శారదమ్మ జిల్లా పశుసంవర్ధక అధికారి ప్రారంభించి ఈ సందర్భంగా మాట్లాడుతూ పశువులలో ఎదకు రావడానికి, ఎద లక్షణాలు వాటి ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం డాక్టర్ రమణయ్య ఉప సంచాలకులు మాట్లాడుతూ లింగ నిర్ధారిత వీర్యం వల్ల ఉపయోగాలు వాటిని విరివిగా రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు మరియు పశువులలో మేలైన యాజమాన్య పద్ధతులు, ఎడాదికి ఒక దూడ ప్రాముఖ్యతను వివరించారు. కడప డి ఎల్ డి ఏ డా? శరత్ కుమార్, మాట్లాడుతూ ప్రభుత్వం 1350 రూపాయలు ధర నిర్ణయించి లింగ నిర్దరిత వీర్యం ప్రవేశపెట్టారు. సబ్సిడి రూ॥ 850/- రైతు 500 చెలిస్తే లింగ నిర్ధారిత వీర్యం అందిస్తోంది. వాటి ప్రాముఖ్యతను రైతు సోదరులు ఉపయోగించుకోవాలన్నారు. డా? పవన్ కుమార్ మాట్లాడుతూ లేగ దూడల సంరక్షణ, దూడల యాజమాన్య పద్ధతులు గురించి వివరించారు. డా? హేమలత మాట్లాడుతూ పశువులలో వచ్చే గర్భకోశవ్యాదులు,దూడల పెంపకం లింగనిర్ధారణ వీర్యం వల్ల లాభాలను వివరించారు మరియు పశువులలో వచ్చే వ్యాధులు నివారణ చర్యలు గురించి వివరించారు. ఈ కార్యక్రమములో పశుసంవర్ధక సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొనారు...

# అక్షరసాధకుడు.. విజ్ఞాన సేవకుడు..

### మొగిలిగిద్ద పాఠశాలకు ప్రగతి వెలుగులు తెచ్చిన గురువర్యుడు..

### స్వాతంత్ర సమరయోధుడు ఎన్.కే.రంగారావు ఆచార్య హరగోపాల్ లాంటి మేధావులను తయారు చేసిన చరిత్ర..

### కోట్ల విలువైన భూమి నిర్దవెల్లి లో బడికి ధారదత్తం

### షాద్ నగర్ లో తొలి ఐటిఐ, టిటిఐ, డిగ్రీ కళాశాల ఆయనవే

### 150 సంవత్సరాల వసంతాల వేళ గుర్తు చేసుకుందాం

నేను నాటిన చిన్న విత్తనం.. వే వేల అక్షర వనాలను అందించే కల్పవృక్షం.. ఈ మాటలు చెప్పింది ఎవరో కాదు.. స్వాతంత్ర సమరయోధుడుగా, విద్యావేత్తగా, విద్యాలయాల రూపకర్తగా నియోజకవర్గంలో కీర్తి ప్రతిష్టలు అందుకున్న ఎన్.కే రంగారావు. షాద్ నగర్ పట్టణంలోని ఠాగూర్ ఉన్నత పాఠశాల వ్యవస్థాపకుడు ఎన్ కె రాజేంద్రప్రసాద్ తండ్రిగారైన ఎన్ కే రంగారావు కు మొగిలిగిద్ద పాఠశాలతో ఉన్న అనుబంధం ఎప్పటికీ మరువలేదు. విద్యావ్యవస్థలో తనదైన ముద్ర వేసి కోట్లాది రూపాయల విలువైన భూమిని సైతం అక్షర సైనికులను తయారు చేసేందుకు ధారదత్తం చేసిన ఆయన ప్రత్యేకతల గురించి ఒక్కసారి చెప్పుకుంటే..ఫరూక్ నగర్ మండల కేంద్రంలో నివాసం ఉండే ఎన్ కే రంగారావు స్వగ్రామం కేశంపేట మండలం నిర్ద వెల్లి. నిజాం కాలంలోనే ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా కొలువుతీరిన ఆయన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావు తో కలిసి స్వాతంత్ర ఉద్యమంలో పాల్పంచుకున్నారు. తర్వాత కాలంలో విద్యాభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగారు. తనకున్న జీతంలో విద్యాలయాలకు డబ్బులు ఖర్చు చేస్తూ ఎంతోమందికి చదువు చెప్పించిన ఘనత ఆయన సొంతం. ఆయన స్వగ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల భవనం కోసం కోట్ల విలువైన తన సొంత భూమిని ఆయన ప్రభుత్వానికి ఇచ్చారు. ఫరూక్నగర్ మండల కేంద్రంలో గల ఉన్నత పాఠశాలకు కూడా ఆయన సేవలు అందించారు. ఇక షాద్ నగర్ పరిధిలో మొట్టమొదటి ఐటిఐ, టిటిఐ, ప్రభుత్వ డిగ్రీ కళాశాల వంటివి ఆయన ఆధ్వర్యంలోనే రూపుదిద్దు కున్నాయి. చదువుకునే ఆర్థిక స్తోమత లేని వారిని కూడా చేరదీసి తన కళాశాలలో, పాఠశాలల్లో చదువులు చెప్పించడం, టిటిఐ, ఐటిఐ శిక్షణల ద్వారా వారికి ఉపాధి అందించడం వంటి ఎన్నో కార్యక్రమాలు ఆయన చేపట్టారు. అక్షర సేవలో అలుపెరుగని సేవకుడిలా ఆయన ముందుకు సాగిన తీరు చిరస్మరణీయం. షాద్ నగర్ నియోజకవర్గం లో మొట్టమొదటి పాఠశాల మొగిలిగిద్ద పాఠశాల. 1873లో కేవలం ఉర్దూ మాధ్యమంగా ఉన్న ఈ పాఠశాలను 1956లో బూర్గుల రామకృష్ణారావు సహకారంతో ఉన్నత పాఠశాలగా తీర్చిదిద్దడమే కాకుండా, తెలుగు మీడియంలో ఈ పాఠశాల ద్వారా ప్రవేశపెట్టి కీర్తి గడించారు. అప్పట్లో పాఠశాలకు ఎలాంటి సదుపాయాలు లేకపోయినా తనకున్న కొద్దిపాటి జీవితంలో నుంచి ఫర్నిచర్ తెప్పించి ఏర్పాటు చేయడం, దాతల సహకారంతో పాఠశాలకు సదుపాయాలు చేకూర్చడం వంటివి చేపట్టారు. చుట్టుముట్టున్న గ్రామీణ విద్యార్థులకు ఎంతో కీలకం. మొగిలిగిద్ద పాఠశాల 150 వసంతాల వేడుకను జరుపుకుంటున్న ఈ శుభ సమయంలో, సాక్షాత్తు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటిస్తున్న తరుణంలో ఈ పాఠశాల కోసం నిరంతర సేవకుడిలా కృషిచేసిన ఎన్కె రంగారావు సేవలు ప్రతి ఒక్కరు గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉంది.

# జంగారెడ్డిగూడెంలో పిచ్చి కుక్క స్వైరవిహారం

ఏలూరు,(శ్రీచక్ర) జంగారెడ్డిగూడెంలో పిచ్చి కుక్క స్వైరవిహారం చేసింది. స్థానిక సిఎన్ఆర్ మాల్ వద్ద 8 మందిపై పిచ్చి కుక్క దాడి చేసింది. ఒక మహిళ ముఖంపై ,మరో వ్యక్తి చెవి కన్నుపై పిచ్చికుక్క కరవడంతో తీవ్ర గాయాలయ్యాయి. ఆ ఇద్దరిని వైద్యులు ఏలూరు ఆసుపత్రికి రిఫర్ చేసారు.



## శ్రీ వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవ సందర్భంగా మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ ప్రత్యేక పూజలు



కర్నూలు, జనవరి 31 (శ్రీచక్ర): శ్రీ వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవ సందర్భంగా మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ సతి సమేతంగా పూల బజార్ నందున్న అమ్మవారి శాలలో, అలాగే కల్లూరు నందు ఉన్న అమ్మవారి శాలలో శుక్రవారం ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా టీజీ వెంకటేష్ దంపతులను పండితులు వేదమంత్రాలతో ఆశీర్వచనం పలికారు. అనంతరం టీజీ వెంకటేష్ మాట్లాడుతూ ఆర్యవైశ్యుల ఆడపడుచుల ఆత్మాభిమానం కోసం వాసవి మాత ఆత్మార్పణ చేసిన రోజు,ఈ రోజు అని తెలిపారు. ఆమెతో పాటు 102 మంది కూడా అగ్నికి ఆహుతై ఆత్మార్పణ చేశారని తెలిపారు. అందుకే ఆర్యవైశ్యులకు 102 గోత్రాలు ఏర్పడ్డాయని, ఆ గోత్ర నామాల ప్రకారమే సంప్రదాయ బద్ధంగా వివాహాలు చేసుకోవడం జరుగుతుందని టీజీ తెలిపారు. ఆర్యవైశ్యులకు ఎంతో పవిత్రమైన అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారిక కార్యక్రమంగా నిర్వహించ తలపెట్టడం అభినందనీయమన్నారు. అంతేకాకుండా పెనుగొండలో జరిగే ఈ వేడుకలకు స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి టీజీ భరత్ హాజరు కావడం హర్షించదగ్గ విషయమని అన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ఆర్యవైశ్యులు అందరూ నియమ నిబద్ధతతో వ్యాపారాలు నిర్వహించుకుంటూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నట్లు టీజీ వెంకటేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కూడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, వాయుగుండ్ల సుబ్బారావు, విఠల్ శెట్టి, సుబ్రహ్మణ్యం, శేషగిరి శెట్టి తదితరులు పాల్గొన్నారు.

## దిక్కుమొక్కు లేని చిన్నారులను చేరదీసి వారిని ప్రయోజకులుగా చేయడమే ఈ ఆకస్మిక తనిఖీలు

### వీధి బాలల నిర్మూలనకై ఆకస్మిక తనిఖీలు



కర్నూలు, జనవరి 31 (శ్రీచక్ర): వీధి బాలల దినోత్సవం సంధర్భంగా శుక్రవారం కర్నూలు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి, శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్ వెంకట హరినాథ్, డిప్యూటీ కమిషనర్ అఫ్ లేబర్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, కర్నూలు అర్బన్ తహసీల్దార్ ఈ. వెంకట లక్ష్మి, డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సెల్ యం. శివరామచంద్ర రావు, మహిళ పోలీస్ ఎస్. ఐ. రమణా రావు, సి.డబ్లు.సి.మెంబర్ వెంకట రాముడు ఆద్వర్యంలోవీధి బాలలను గుర్తించడానికి ప్రత్యక్షంగా కదం కదిపారు. సంబంధిత శాఖ అధికారులు, మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమం, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, ప్రాజెక్ట్ మేనేజర్, జాతీయ బాల శ్రమ ప్రాజెక్ట్, కర్నూలు, జిల్లా ప్రొబేషనరీ అధికారి, కౌన్సెలర్, సివిల్ సొసైటీ వారు, పోలీసు, జువెనైల్ సంక్షేమం మొదలైన అధికారుల సహకారంతో కర్నూలు పట్టణంలో బృందంగా వెళ్ళి కొత్త బస్టాండ్, పాతబస్టాండ్, రాజ్ విహార్, రైల్వే స్టేషన్, చిల్డ్రన్ పార్క్, భూపాల్ కాంప్లెక్స్ మొదలగు ఏరియాలలో తనిఖీలు నిర్వహించారు. జిల్లాను బాలల స్నేహపూర్వక జిల్లాగా తీర్చిదిద్దాడానికి సిబ్బంది అందరూ సమిష్టిగా పనిచేయాలని చెప్పారు. ఎవ్వరికైనా, ఎప్పుడైనా, ఎక్కడైనా వీధి బాలలు కనిపిస్తే లీగల్ సర్వీసెస్ టోల్ ఫ్రీ నెంబర్ 15100 లేదా చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్1098కు తెలుపవలసినదిగా కోరుచున్నామని తెలియజేయడమైనది . ఈ కార్యక్రమంలో సంబందిత శాఖల వారందరూ పాల్గొనారు.

## దేశంలోనే మొట్టమొదటి సారి వాట్సప్ గవర్నెన్స్ -టీడీపీ ఇన్చార్జి ఎన్. రాఘవేంద్రరెడ్డి

మంత్రాలయం,జనవరి 31,(శ్రీచక్ర) :దేశంలోనే మొట్టమొదటి సారి వాట్సప్ గవర్నెన్స్ విధానాన్ని తొలిసారి మన రాష్ట్ర టీడీపీ ప్రభుత్వం ప్రవేశ పెట్టిందని మంత్రాలయం నియోజకవర్గం టీడీపీ ఇన్ చార్జ్ ఎన్ రాఘవేంద్ర రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మాధవరం గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏపీ ప్రభుత్వం ప్రజలకు వాట్సప్ పాలన ( మన మిత్ర) పేరు తో 161 రకాల సేవలను అందిస్తోందన్నారు. దేశంలోనే మొట్టమొదటిసారి వాట్సాప్ గవర్నెన్స్ విధానాన్ని మన రాష్ట్రంలో ప్రవేశపెట్టిన విజినరీ లీడర్ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు.ధ్రువపత్రాలు కోసం ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిరిగే విధానానికి ఇక స్వస్తి పలికేందుకు ప్రభుత్వం దీన్ని తీసుకువచ్చిందన్నారు. తొలివిడత లో దేవాదాయ బుకింగ్, ఫిర్యాదు పరిష్కరణ, ఏపిఎస్ఆర్టీసీ, ఎనర్జీ సేవలు, స0రెవెన్యూ, ఆరోగ్య కార్డు,పోలీస్ శాఖ మరియు వివిధ సేవలు వాట్సాప్ లోనే వినతులు స్వీకరించేందుకు వీలుంటుదన్నారు. పౌరుల సమాచారం సైబర్ నేరగాళ్ల చేతికి



చిక్కకుండా జాగ్ర త్తలు తీసుకోవాలి. వాట్సాప్ ద్వారా సేవలందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అక్టోబర్ 22న తో మెట కంపెనీ తో ఒప్పందం చేసుకుంద న్నారు. విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ప్రారంభిం చారని గుర్తు చేశారు.

# గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, చిన్నపిల్లలకు నాణ్యతతో కూడిన పౌష్టికాహారం అందించే విధంగా చర్యలు చేపట్టండి

**మహిళ, శిశు అభివృద్ధి వికలాంగులు మరియు సీనియర్ సిటిజన్స్ శాఖల సెక్రటరీ శ్రీమతి ఏ.సూర్య కుమారి**






కర్నూలు, జనవరి 31 (శ్రీచక్ర): గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, చిన్నపిల్లలకు నాణ్యతతో కూడిన పౌష్టికాహారం అందించే విధంగా చర్యలు చేపట్టాలని మహిళ, శిశు అభివృద్ధి వికలాంగులు మరియు సీనియర్ సిటిజన్స్ శాఖల సెక్రటరీ శ్రీమతి ఏ.సూర్య కుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం సునయన ఆడిటోరియంలో వివిధ ఐసిడిఎస్ అంశాల అమలు పై మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ వేణు గోపాల్ రెడ్డి తో కలిసి మహిళ, శిశు అభివృద్ధి వికలాంగులు మరియు సీనియర్ సిటిజన్స్ శాఖల సెక్రటరీ ఐసిడిఎస్ సిడిపిఓ, సూపర్వైజర్ లతో సమీక్ష నిర్వహించారు.. ఈ సందర్బంగా సెక్రెటరీ మాట్లాడుతూ అంగన్వాడీ సెంటర్ లోని పిల్లలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వములు మంచి పోషకాహారాలు అందిస్తున్నారన్నారు.. ఈ పోషకాహారం తీసుకోవడం వల్ల గర్భిణీ స్త్రీలకు, చిన్న పిల్లలకు రక్తహీనత, బరువు తక్కువ వంటి సమస్యలు తలెత్తకుండా ఉంటాయన్నారు. కావున అంగన్వాడి సెంటర్ లలో ఉన్న టీచర్లు, హెల్పర్లు నిబద్ధతతో పనిచేసి గర్భిణీ స్త్రీలకు, చిన్నపిల్లలకు పోషకాహారము సక్రమంగా అందజేయలన్నారు.. అదే విధంగా పోషకాహారమే కాకుండా చేతులను శుభ్రంగా ఉంచుకోవడం, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం ఆరోగ్యంగా ఉండే విధంగా పలు సూచనలు ఎప్పటికప్పుడు వారికి తెలియజేస్తూ వారిని ఆరోగ్యంగా ఉంచే విధంగా సూపర్వైజర్లు, సిడిపివో లు సక్రమంగా బాధ్యత నిర్వహించాలన్నారు. దేశంలో ఉన్న అంగన్వాడీ సెంటర్లలో కంటే మన రాష్ట్రంలో అంగన్వాడీ సెంటర్లలో మంచి పోషకాహారం అందించడం జరుగుతుందన్నారు. చిన్నపిల్లల మెదడు 1000 రోజుల లోపల అభివృద్ధి చెందుతుందని, అంత లోపల పిల్లలకు సరైన పోషకాహారము అంగన్వాడీ కేంద్రాలలో అందించాలన్నారు. తల్లి విద్యావంతురాలు అయితే పిల్లలు ఆరోగ్యవంతంగా ఉంటారన్నారు. బాల్య వివాహాలు, మేనరిక వివాహాలు, చిన్న వయసులోనే గర్భం దాల్చకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు.. ఆంధ్రప్రదేశ్ లో 1975వ సంవత్సరము నుండి ఐసిడిఎస్ కార్యక్రమాలు జరుగుతున్నావని, ప్రస్తుతానికి 50 సంవత్సరాలు పూర్తి అయినదన్నారు.. కావున రాష్ట్రంలో గర్భిణీ స్త్రీలు, చిన్నపిల్లలకు ఎటువంటి అనారోగ్య సమస్యలు ఉండకుండా చేసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ను దేశంలో అగ్రగామిగా ఉండాలని కోరుకుంటున్నాను అని తెలిపారు.మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో 1975వ సంవత్సరము నుండి ఐసిడిఎస్ కార్యక్రమాలు జరుగుతున్నాయని, 50 సంవత్సరాలు నిండిన సందర్భంగా ఐసిడిఎస్ యొక్క కార్యక్రమాలు చాలా సక్రమంగా జరుగుతున్నప్పటికీ కొన్ని ప్రదేశాలలో పిల్లలు బరువు తక్కువగా, ఎత్తు తక్కువగా ఉండటం గర్భిణీ స్త్రీలు రక్తహీనత బాధపడటం వంటి సంఘటనలు ఇంకా చూస్తున్నామన్నారు... వీటిని వెంటనే తగ్గించే విధంగా ఐసిడిఎస్ సిబ్బంది సమిష్టిగా చర్యలు తీసుకొని చిన్న పిల్లలు, గర్భిణీ స్త్రీల ఆరోగ్యాలు బాగు ఉండే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు. అనంతరం డైరెక్టర్ మండలాల వారీగా అంగన్వాడీ కేంద్రాలలో ఉన్న త్రాగునీరు, టాయిలెట్స్, కరెంటు మొదలగు విషయాలపై మరియు పిల్లల ఎత్తు, బరువు, రక్తహీనత, గర్భిణీ స్త్రీల రక్తహీనత పోషకాహార సరఫరా మరియు పిల్లల ఆరోగ్య పరిస్థితుల అంశాల పై సమీక్ష నిర్వహించి వారు వెనుకబడిన విషయాలలో తగు సూచనలు ఇచ్చారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు, బాలింతలు, చిన్న పిల్లలకు అందించే పోషకాహారం నాణ్యతగా ఉండే విధంగా తగిన చర్యలు తీసుకోవాలన్నారు.. సమావేశంలో ఐసిడిఎస్ పిడి నిర్మల, సిడిపిఓలు సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాల నిర్మూలనతో సమాజాన్ని కాపాడుకోవాలి

**అన్ని శాఖలు బాల్య వివాహాలు అరికట్టడానికి సమన్వయంతో పని చేయాలి**
**మహిళా,శిశు, వికలాంగ, వయోవృద్ధుల సంక్షేమ శాఖ సెక్రటరీ శ్రీమతి ఏ.సూర్య కుమారి**






కర్నూలు, జనవరి 31 (శ్రీచక్ర): బాల్య వివాహాల నిర్మూలనతో సమాజాన్ని కాపాడుకోవాలని, అన్ని శాఖలు బాల్య వివాహాలు అరికట్టడానికి సమన్వయంతో పని చేయాలని మహిళా,శిశు, వికలాంగ, వయోవృద్ధుల సంక్షేమ శాఖ సెక్రటరీ శ్రీమతి ఏ.సూర్య కుమారి పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు, తహశీల్దార్లు, మండల విద్యా శాఖాధికారులు, వైద్య ఆరోగ్య శాఖ,పోలీస్ అధికారులతో బాల్య వివాహాల నిర్మూలనపై మహిళా,శిశు, వికలాంగ, వయోవృద్ధుల సంక్షేమ శాఖ సెక్రటరీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సెక్రటరీ మాట్లాడుతూ బాల్య వివాహాల నిర్మూలన ఒక్క మహిళా శిశు సంక్షేమ శాఖ బాధ్యత కాదని, అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఎన్జీఓ లు, గ్రామ పెద్దలు అందరూ సమిష్టి గా, సమన్వయంతో పని చేస్తేనే ఇది సాధ్యమవుతుందని తెలిపారు..పెళ్లి పీటల మీద ఆపడం కాదు..అంతవరకు రాకుండా చూడాలన్నారు..చిన్న వయసులో పెళ్లి చేయాలన్న ఆలోచన రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు..18సం.లు లోపు బాలికలను ఇబ్బంది పెడితే పోక్సో కేసు నమోదై, అబ్బాయిల జీవితాలు నాశనం అయ్యే అవకాశం ఉంటుందన్నారు. ఆడపిల్లలను తప్పనిసరిగా చదివించాలని, వారికి కావాల్సిన నైపుణ్యాలను నేర్పించాలని, వారిలో మనోధైర్యాన్ని నింపే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. స్కూల్ దూరంగా ఉన్న గ్రామాల్లో పిల్లల్ని పాఠశాలలకు తీసుకువెళ్లేందుకు ఎస్సీ, ఎస్టీ, ట్రాన్స్జెండర్, బీసీ లలో ఎవరికైతే ఎక్కువ సబ్సిడీ వస్తుందో, వారికి ఓమ్ని వాహనాలు ఇప్పించాలని సెక్రటరీ సూచించారు.. ఆ విధంగా చేయడం ద్వారా పిల్లల డ్రాప్ ఔట్ సంఖ్య తగ్గడంతో పాటు, వాహనం ద్వారా ఉపాధి కల్పించినట్లు ఉంటుందన్నారు... ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత ఆరు నెలలుగా 746 బాల్య వివాహాలను నివారించడం జరిగిందన్నారు. బాల్య వివాహాల వల్ల పుట్టే పిల్లలు ఆరోగ్యంగా ఉండరని, ఈ విషయం పై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. స్కూల్స్, వసతి గృహాల్లో 20 మందితో కలిపి అబ్బాయి, అమ్మాయిలకు వేరే వేరేగా గ్రూప్స్ ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలని సూచించారు. క్షేత్ర స్థాయిలోపోలీస్ అధికారులు బాల్యవివాహాల నిర్మూలనపై శ్రద్ధ గా పని చేయాలని ఆమె సూచించారు..గ్రామ స్థాయిలో మహిళా ఉద్యోగులు ఎక్కువగా ఉన్నారని, వారి ద్వారా అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని సెక్రటరీ ఆదేశించారు. అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించినప్పుడు ఈ అంశంపై తప్పనిసరిగా మాట్లాడాలని సూచించారు.జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా మాట్లాడుతూ జిల్లాలో బాల్య వివాహాలను అరికట్టేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు..జిల్లాలో పేదరికం, వలసలు, మూఢనమ్మకాలు, అభద్రత భావం, తక్కువ అక్షరాస్యత వంటి కారణాలతో బాల్య వివాహాలు జరుగుతున్నాయని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ ఏడాది 64 బాల్య వివాహాలను ఆపడం జరిగిందన్నారు.. బాల్య వివాహాలకు సంబంధించి పూర్తిస్థాయి వివరాలను తీసుకుని విశ్లేషణ చేస్తున్నామని, అందుకు సంబంధించిన నివేదికను త్వరలో సమర్పిస్తామని కలెక్టర్ సెక్రటరీ కి వివరించారు. కర్ణాటక రాష్ట్ర సరిహద్దులో ఉన్న 5 మండలాలైన ఆదోని, ఎమ్మిగనూరు, గోనెగండ్ల , మంత్రాలయం, సి.బెళగల్ మండలాలను హై రిస్క్ మండలాలుగా గుర్తించడం జరిగిందన్నారు. ఈ మండలాలలో బాల్య వివాహాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. 17, 18, 19 ఏళ్ల వయసు ఉన్న వారిలో బాల్య వివాహాలు ఎక్కువగా జరిగాయని, ఇందులో బడి మధ్యలో మానేసిన వారు కూడా ఉన్నారన్నారు. అప్పర్ ప్రైమరీ పాఠశాల 7 వ తరగతి వరకు ఉంటుందని, 8వ తరగతికి పాఠశాల మారాలంటే 2 కిలోమీటర్ల దూరం వెళ్ళాల్సిన అవసరం ఉంటుందని, అందువల్ల బడి మాన్పించి, బాల్య వివాహాలు చేయడం జరుగుతోందన్నారు.. ఆడపిల్ల అని అభద్రతా భావం, బాధ్యత తీర్చుకోవాలి అనే ఉద్దేశ్యంతో కూడా చిన్న వయస్సులోనే పెళ్ళిళ్లు చేస్తున్నారని తెలిపారు. తల్లి దండ్రులతో పాటు పిల్లలు కూడా వలసలు వెళ్తున్నారని, తద్వారా పిల్లలు డ్రాప్ ఔట్ అవ్వడమే కాకుండా సీజనల్ వసతి గృహాలను ప్రారంభించడం జరిగిందన్నారు. ఇప్పటివరకు 35 ప్రారంభించడం జరిగిందని, మరో 12 తెరిచేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.. బాల్య వివాహాలను నిర్మూలించేందుకు గాను గ్రామ స్థాయిలో 682 గ్రామ కమిటీ లను చేశామన్నారు. చట్టంపై అవగాహన, బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ 159 అవగాహన సదస్సులను నిర్వహించామన్నారు. అదే విధంగా స్టేక్ హోల్డర్ లకు శిక్షణ కార్యక్రమాలను నిర్వహించామని, ఎనిమిది ఎఫ్ఐఆర్లను నమోదు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు..బాల్య వివాహాలను నిర్మూలించేందుకు గాను ఫిల్మ్ స్కిట్, పబ్లిసిటీ , ర్యాలీ ల అవగాహన కల్పిస్తున్నామన్నారు. స్వయం సహాయక సంఘాలను కూడా ఇందులో భాగస్వాములను చేశామని, పాఠశాలల్లో కూడా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందని కలెక్టర్ వివరించారు. మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ సర్వే ప్రకారం భారతదేశంలో బాల్య వివాహాల శాతం 23 ఉండగా, ఆంధ్ర రాష్ట్రంలో 29.3 శాతం బాల్య వివాహాలు జరుగుతున్నాయని, రాష్ట్ర సరాసరి కన్నా ఎక్కువ శాతం ఉమ్మడి కర్నూలు జిల్లాలో 37 శాతం బాల్య వివాహాలు నమోదు అవుతున్నాయన్నారు. గత అనేక సంవత్సరాలుగా బాల్య వివాహాలను రూపుమాపేందుకు కృషి చేయడం జరుగుతోందని కానీ ఐసిడిఎస్ శాఖ ఒక్కదాని వల్ల బాల్య వివాహాల నివారించలేరని, అన్ని శాఖలు సమన్వయం చేసుకుంటూ బాల్య వివాహాలను నిర్మూలించాలని సూచించారు.. రాష్ట్ర ముఖ్యమంత్రి స్వర్ణాంధ్ర 2047 విజన్ ప్లాన్ లో ప్రధాన అంశం బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్ అని, ఈ దిశగా అన్ని శాఖల అధికారులు బాల్య వివాహాలను రూపుమాపేలా కృషి చేయాలని డైరెక్టర్ తెలిపారు. అనంతరం కిషోరి బాలిక స్వేచ్ఛ కు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు.సమావేశంలో ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా, స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆర్జెడి రోహిణి, యూనిసెఫ్ డైరెక్టర్ మురళీకృష్ణ, ఐసిడిఎస్ పిడి నిర్మల, జిల్లా పరిషత్ సీఈవో నాసర రెడ్డి, జిల్లా అధికారులు, తహసిల్దారులు, మండల విద్యాశాఖ అధికారులు, పోలీస్ అధికారులు, వైద్య ఆరోగ్య అధికారులు, అంగన్వాడి సిడిపివోలు, సూపర్వైజర్లు, తదితరులు పాల్గొన్నారు..

# వాట్సాప్ గవర్నెన్స్ ప్రపంచానికే రోల్ మోడల్,

ఎమ్మిగనూరు,(పెద్దకడబూరు)జనవరి,31 (శ్రీ చక్ర):- ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , మంత్రి నారా లోకేష్ బాబు ఆధ్వర్యంలో ఏపీలో సుపరిపరిపాలన విధానం ప్రపంచానికే రోల్ మోడల్ గా మారుతోందని టిడిపి మండల నాయకుల అనుచరులు బొగ్గుల తిక్కన్న,అన్నారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి ఎన్. రమాకాంత్ రెడ్డి ఆదేశాల మేరకు బొగ్గుల తిక్కన్నమిడియాతోమాట్లాడుతూ,రాష్ట్రంలో9552300009 వాట్సప్ గవర్నెన్స్ ప్రారంభించిన నేపథ్యంలో ఆయన సీఎం చంద్రబాబు నాయుడుకి , మంత్రి నారా లోకేష్ కి, బొగ్గుల తిక్కన్న,ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గతంలో ప్రజల వద్దకే పాలన తెచ్చామని గొప్పలు చెప్పుకున్న వైసిపి నాయకులు చిన్న సమస్యను కూడా పరిష్కరించలేకపోయారన్నారు. ప్రజల సమస్యల కోసం కార్యాలయాల చుట్టూ ప్రదక్షణలు తప్ప ప్రజలకు జరిగిన ప్రయోజనం లేదన్నారు. ప్రజల ఎదుర్కొంటున్న కష్టాలపై ఎన్నో అంశాలు టీడీపీ యువ నాయకుడు నారా లోకేష్ కి యువగళం పాదయాత్ర ద్వారా తెలిశాయని,. అందుకే వినూత్న ఆలోచనే ఇలాంటి గవర్నెన్స్ తీసుకురావాలని మంత్రి నారా లోకేష్ బాబు కోరిక మేరకే కూటమి ప్రభుత్వం ఈపథకం అమలకు శ్రీకారం చుట్టిందన్నారు. దేశంలోనే తొలిసారిగా ఇలాంటి వాట్సప్ గవర్నెన్స్ తీసుకొచ్చిన ఏపి కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ,డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో మంత్రి నారా లోకేష్ ఆలోచనతో ఈ విధానం ద్వారా ప్రజల సమస్యలు త్వరగా పరిష్కారమవుతాయన్నారు. తొలివిడతలో దేవాదాయ, విద్యుత్, ఆర్టీసీ , రెవెన్యూ, అన్నక్యాంటీన్, సీఎంఆర్ఎఫ్, మున్సిపాల్ శాఖల్లో 161 సేవలు అందించనున్నట్టు చెప్పారు. దీని ద్వారా వేగంగా పౌరసేవలు, పారదర్శకత, జవాబుదారీతనంలో భాగంగా వాట్సాప్ గవర్నెన్స్ ఉపయోగపడుతుందన్నారు. రెండో విడతలో వాట్సాప్లో 360 సేవలను అందుబాటులో ఉంచుతారన్నారు. ప్రజలు గతంలోగా ఏదైనా సర్టిఫికెట్ కావాలంటే కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదని వాట్సప్ గవర్నెన్స్ ద్వారా పొందవచ్చున్నారు. ప్రతి సర్టిఫికెట్ పైన క్యూఆర్ కోడ్ ఉంటుందని..వాట్సాప్ గవర్నెన్స్ తో ఎక్కడా నకిలీకి ఆస్కారం ఉండదన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ సేవల్ని 9552300009 వాట్సాప్ నెంబర్ ద్వారా ప్రజలు అన్ని సేవలు సద్వినియోగం చేసుకోవాలని బొగ్గుల తిక్కన్న,పిలుపునిచ్చారు.



## ముగిసినరిటైర్డ్ న్యాయమూర్తులకు, న్యాయ వాదులకు మధ్యవర్తుల శిక్షణా తరగతులు






ఏలూరు జనవరి 31( శ్రీచక్ర )జాతీయ న్యాయ సేవాధికార సంస్థ న్యూఢిల్లీ వారిఆధ్వర్యంలో ఐదు రోజులపాటు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని రిటైర్డ్ న్యాయమూర్తులకు, ఎంపిక చేసిన న్యాయవాదులకు సోషల్ వర్కర్లకు ఐదు రోజులపాటు నిర్వహించిన మధ్యవర్తుల శిక్షణా తరగతులను ముగింపు కార్యక్రమంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి (యఫ్.ఏ.సి) ఎం సునీల్ కుమార్ పాల్గొన్నారు ఈ సందర్భంగా సభను ఉద్దేశించి మాట్లాడుతూ కేసుల త్వరితగతిన పరిష్కరించడానికి మధ్యవర్తిత్వం ఎంతో ఉపయోగపడుతుందని ఈ ఐదు రోజులపాటు నిర్వహించిన శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకొని కేసుల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు, కొన్ని కేసులలో అవగాహన లోపం రాజీ పడటం లేదని ఈ మధ్య వత్తులు సముచిత కౌన్సెలింగ్ నిర్వహించడం ద్వారా కేసులను త్వరగా పరిష్కరించవచ్చుని సూచించారు మరియు కార్యక్రమంలో రెండవ అదనపు జిల్లా జడ్జి పి. మంగకుమారి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె. రత్న ప్రసాద్, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కోనే సీతారాం, జాతీయ న్యాయ అధికార సంస్థ, న్యూఢిల్లీ రిసోర్స్ పర్సన్స్ పుష్ప గుప్తా, దీపక్ డింగరా తదితరులు పాల్గొన్నారు.

## సిసి టీవీ కెమెరాలు ఏర్పాటుకు యజమానులకు నోటీసులు జారీ




కాజులూరు, జనవరి 31( శ్రీచక్ర)కాకినాడ జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్, ఆదేశాల మేరకు కాజులూరు మండలం గొల్లపాలెంలో పలుచోట్ల సిసి టీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఆయా యజమాన్యులకు నోటీసులు గొల్లపాలెం పోలీస్ అందజేశారు. ఈ మేరకు శుక్రవారం ఇటీవల దొంగతనాలు ఎక్కువగా జరుగుతున్న తరుణంలో మందుజాగ్రత చర్యల్లో భాగంగా ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సేఫ్టీ ఎన్ఫోర్స్మెంట్ యాక్ట్ 2013 సెక్షన్ 3 ప్రకారం స్కూల్స్, కాలేజీలు, బ్యాంక్స్, ఫైనాన్స్ కంపెనీలు, ఆయిల్ బంక్ లతోపిటు ఇతర వాణిజ్య సంస్థలకు చెందిన వారి పరిసరాలను మొత్తం కవర్ చేసేవిధంగా, అలాగే వారి యొక్క పరిసరాలను చేరుకోటానికి ఉపయోగించే రోడ్ మార్గం కూడా కవర్ అయ్యేలాగా తగినన్ని సిసిటీవి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని గొల్లపాలెం ఎస్సై మోహన్ కుమార్ యజమానులకు నోటీసు ద్వారా తెలియజేసారు.దీంతో పలుచోట్ల ఆయా యాజమానులకు ఈ నోటీసులు అందజేసి సిసిటివీలు ఏర్పాటు ద్వారా కలిగే ప్రయోజనాలు, తీసుకోవలసిన జాగ్రత్తలు తెలియజేశారు.

## క్యాలెండర్ లను అందజేసిన కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తులు



కోట జనవరి 31 (శ్రీచక్ర): కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తులు ఆధ్వర్యంలో కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగస్తుల అసోసియేషన్ తిరుపతి జిల్లా క్యాలెండరు ను గూడూరు నందు పలు శాఖల అధికారులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఫనబాక.హేమంత్, కోశాధికారి కోట్లపూడి. జయ శేఖర్,ఏపీ జేఏసి అమరావతి జిల్లా నాయకురాలు పద్మజా,వైస్ ప్రెసిడెంట్ అర్జున్,కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## గునుపూడి శివాలయం వద్ద మహాశివరాత్రి పురస్కరించుకుని పందిరి రాట కార్యక్రమం





భీమవరం జనవరి 31( శ్రీ చక్ర.)భీమవరం గునుపూడిలో వేంచేసి యున్న పంచరామక్షేత్రం శ్రీ సోమేశ్వర జనార్ధన స్వామి వార్ల ఆలయంలో మహాశివరాత్రి పురస్కరించుకుని శుక్రవారం ఆలయ ప్రాంగణం వద్ద పందిరి రాట ముహూర్తం వేద పండితుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉదయం 11 గంటల 52 నిమిషాలకు పందిరి రాట కావించారు.2025 ఫిబ్రవరి 24వ తేదీ నుండి ఫిబ్రవరి 28వ తేదీ వరకు వార్షిక కళ్యాణోత్సవములు(మహాశివరాత్రి కళ్యాణోత్సవనీ) ఈ కార్యక్రమం నందు భక్తులు, స్థానికులు పాల్గొని యున్నారు.

## కోడిపందాలపై దాడి నలుగురు అరెస్టు.



కాజులూరు, జనవరి 31(శ్రీచక్ర)గొల్లపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో కోడిపందాలు ఆడుతున్న వారిపై దాడిచేసి దాడి చేసి నలుగురుని అరెస్టు చేశారు. ఈ మేరకు శుక్రవారంగొల్లపాలెం గ్రామంలో ధనలక్ష్మి పేటలో కోడి పందాలు ఆడుతున్నారని సమాచారం మేరకు గొల్లపాలెం ఎస్సై మోహన్ కుమార్ తన సిబ్బందితో వెళ్లి వారిపై పై దాడి చేసారు .ఈదాడాలో4 గురు వ్యక్తులను అరెస్ట్ చేసి వారినుంచి 1520 రూపాయల నగదు, 1 కోడిపుంజు, 2 కత్తులు స్వాధీనం చేసుకున్నట్లు గొల్లపాలెం ఎస్సై మోహన్ కుమార్ తెలియజేశారు.

## అంతర్జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ

ఏలూరు జనవరి 31 (శ్రీ చక్ర )అంతర్జాతీయ వీధి బాలల దినోత్సవం సందర్భంగా ఏలూరు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కే.రత్న ప్రసాద్ ఆధ్వర్యంలో వైయస్సార్ నగర్ నందు అవగాహన ర్యాలీ మరియుసదస్సు.ను ఆదివారం నిర్వహించారు.. అత్యంత వెనకబడిన ప్రాంతం, పేద వర్గాలు ఎక్కువ ఉండి అనేక వృత్తులు చేసుకుంటూ సంచార జీవితం గడపటం, మరియు కాలనీకి ఆనుకుని ఉన్న డంపింగ్ యార్డ్ కు వెళ్లి ఖాళీ సీసాలు, తుప్పు పట్టినైన ఇనప వస్తువులు ఏరుకుంటూ, మురుకులోనే మగ్గిపోతున్న వారికి అవగాహన కల్పించి వారి పిల్లలను పాఠశాలలో చేర్పించి, పాఠశాలకు క్రమం తప్పకుండా పంపించాలని ఉద్దేశంతో వారికి అవగాహన కల్పించే ఉద్దేశంతో జిల్లా సివిల్ జడ్జ్, మరియు ఏలూరు డి.ఎస్.పి, మరియు లేబర్ డిపార్ట్మెంట్, డిసిపిఓ, ఎస్ ఎస్ ఏ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు, మొదటగా 17 రోడ్ మరియు18 లో ఉన్న తల్లిదండ్రులను కలిసి వారికి పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాల పంపించాలని కోరినారు. తదనంతరం పాఠశాలలో ఏర్పాటు చేసినటువంటి కార్యక్రమంలో జిల్లా సివిల్ జడ్జ్ కే రత్నం ప్రసాద్ గారు మాట్లాడుతూ పిల్లలందరూ క్రమం తప్పకుండా పాఠశాలకు రావాలని, బాగా చదువుకొని ఉన్నత స్థితిలోకి రావాలని, డంపింగ్ యార్డ్లకు చిన్న చిన్న పనులకు వెళ్ళకూడదని హితవు పలికారు. ఏలూరు డిఎస్పి . శ్యామ్ కుమార్ మాట్లాడుతూ బాగా చదువుకోవటం వలన ఉన్నత ఉద్యోగాలు వస్తాయని, పాఠశాలలో



మంచి భోజనం వసతులు కల్పిస్తున్నారని, ఆరోగ్యకరమైన వాతావరణం పాఠశాల ఉంటుందని, మాకు లాగా పోలీసు ఉద్యోగాలకు, ఇంకా మంచి ఉద్యోగాలు రావడానికి ఆస్కారం ఉంటుందని, పిల్లలందరూ ఆరోగ్యంగా ఉండి మంచి చదువు చదవాలని కోరారు. అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ ఆఫీసర్ జి.నాగేశ్వరావు మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రకారం 6 నుండి14 లోపు బాలబాలికలందరూ పాఠశాలలోనే ఉండాలని, నిర్బంధ ప్రాథమిక విద్యను ప్రవేశపెట్టారని, కావల పిల్లలందరూ పాఠశాలకు చక్కగా వచ్చి చదువుకోవాలని, చదువు ద్వారా జ్ఞానం వస్తుందని, జ్ఞానం మన భవిష్యత్తుకు పునాది వేస్తుందని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేద స్థితి నుండి వచ్చి అనేక వేల పుస్తకాలను చదివారని, అందుకే ప్రపంచమేధవయ్యారని గుర్తు చేశారు. డిసిపిఓ సూర్య చక్రవేణి మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఎక్కువ మంది పిల్లలు డంపింగ్ యార్డ్ కు వెళ్తూ ఉదయం నుండి




సాయంత్రం వరకు అక్కడే కాలక్షేపం చేస్తున్నారని, మా డిపార్ట్మెంట్ ద్వారా ప్రతివారం స్పెషల్ డ్రైవ్ చేసి వారి అందరిని పాఠశాలలో చేర్పిస్తున్నామని తెలియజేశారు. రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్జి . సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులు అందరూ బాగా చదువుకుని ప్రయోజకులు కావాలని, పిల్లలు పాఠశాలకు పంపకుండా ఉండే తల్లిదండ్రులను గుర్తించి, వారికి అవగాహన కల్పిస్తామని తెలియజేశారు. కోఆర్డినేటర్ రాధాకృష్ణ మాట్లాడుతూ స్పెషల్ డ్రైవ్ చేసి, బడి బయట ఉన్న పిల్లలందరినీ బడిలో చేర్పిస్తున్నామని, అందించేఅనేక ప్రోత్సాహాలను, పథకాలుపిల్లలు, తల్లిదండ్రులు గుర్తు ఎరిగి, వాటిని పొంది బాగా చదువుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జి.జే.ఎ.స్టీవెన్, జరీనా టీచర్, కిరణ్ కుమారి టీచర్, సి ఆర్ పి సంధ్య, స్థానిక పెద్దలు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు అవసరం:మంత్రి సుభాష్ తండ్రి సత్యం

రామచంద్రపురం, జనవరి 31(శ్రీచక్ర)విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు ఎంతైనా అవసరమని, క్రీడలు ద్వారా శారీరక దృఢత్వాన్ని,మనోబలాన్ని పెంచుతాయని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం అన్నారు. రామచంద్రపురం భాష్యం పాఠశాలలో పాఠశాల స్థాయి సబ్ జోనల్ పరిధిలో శాంతినగర్ , శశికాంత్ నగర్ ,విద్యుత్ నగర్ రామచంద్రపురం మరియు రాయవరం పాఠశాలల మధ్య క్రీడల పోటీలు నిర్వహించారు. స్థానిక జూనియర్ కళాశాల ప్రాంగణంలో జరిగిన ఈ పోటీలకు ముఖ్యఅతిథిగా వాసంశెట్టి సత్యం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలో ఇటువంటి క్రీడలు పోటీలు నిర్వహించడం ఎంతో ఆనందకరమని ఆర్థిక భారం అని ఆలోచించకుండా విద్యార్థుల ఉల్లాసానికి పాఠశాలలు చేస్తున్న కృషిని ఇటువంటి కార్యక్రమాలకు ప్రాముఖ్యతను ఇచ్చినందుకు యాజమాన్యాన్ని ఈసందర్భంగా ప్రశంసించారు. విద్య అంటే కేవలం పుస్తకాలు, చదువులే కాదని మానసిక, శారీరక తోడ్పాటుకు ప్రయత్నాలు చేస్తాయని కొనియాడారు .ఈ పోటీలలో కబడ్డీ



సీనియర్స్ విభాగంలో మరియు జూనియర్స్ విభాగంలో శాంతినగర్, కోకో జూనియర్ విభాగంలో రామచంద్రపురం, వాలీబాల్ సీనియర్ మరియు జూనియర్ విభాగంలో శాంతినగర్, చెస్ జూనియర్ విభాగం భాగంలో రామచంద్రపురం, క్యారమ్స్ జూనియర్స్ విభాగంలో రామచంద్రపురం, సీనియర్ విభాగంలో రాయవరం విద్యార్థులు గెలుపొందారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. శనివారం బాలికల మధ్య పోటీలను నిర్వహిస్తామని పాఠశాల ప్రిన్సిపల్ పి. భాస్కరరావు తెలియజేశారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థులను పాఠశాల జోనల్ ప్రిన్సిపల్ వల్లూరి గోవిందరాజు





అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రిన్సిపాల్స్ , ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వేలాది మంది ప్రజల ఆకలి తీర్చిన మహనీయులు గోపాల్ రెడ్డి

### ఘనంగా కోటలో నల్లపురెడ్డి.గోపాల్ రెడ్డి వర్ధంతి

కోట జనవరి 31 (శ్రీచక్ర) : వేలాదిమంది ప్రజల ఆకలి తీర్చిన ఘనత నల్లపరెడ్డి గోపాల్ రెడ్డికి దక్కునని మాజీ ఎన్ డి సి సి చైర్మన్ నల్లపురెడ్డి జగన్మోహన్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా శుక్రవారం కోట మండలంలోని నల్లపురెడ్డి గోపాల్ రెడ్డి విగ్రహం వద్ద 37వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కోట,వాకాడు,చిట్టమూరు మండలాల నుంచి పలువురు రాజకీయ నాయకులు, నల్లపరెడ్డి అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.అదేవిధంగా నల్లపరెడ్డి.గోపాల్ రెడ్డి విగ్రహానికి ఎన్ డి సి సి చైర్మన్ నల్లపరెడ్డి.జగన్మోహన్ రెడ్డి, మాజీ ఎంపీపీ నల్లపరెడ్డి.వినోద్ కుమార్ రెడ్డి,తిరుపతి పార్లమెంటు ముస్లిం మైనార్టీ నాయకులు షేక్.జలీల్ అహ్మద్,పలువురు నాయకులు,అభిమానులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ నల్లపురెడ్డి గోపాల్ రెడ్డి ప్రజల



బాగోగుల కోసమే జీవితమంతా గడపడం జరిగిందన్నారు.నమ్మిన ప్రజల సంక్షేమం కోసం ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లే వారనీ గుర్తు చేశారు.ఆయన చేసిన సేవలను మరువలేనివని నల్లపరెడ్డి గోపాల్ రెడ్డిని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎన్డీసీసీ చైర్మన్ నల్లపురెడ్డి జగన్మోహన్ రెడ్డి మాజీ ఎంపీపీ నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి తిరుపతి పార్లమెంట్ ముస్లిం మైనార్టీ నాయకులు షేక్.జలీల్ అహ్మద్,చిల్లకూరు.దశరథ రామిరెడ్డి,పలగాటి.భాస్కర్ రెడ్డి, ఎరటపల్లి మధుసూదన్ రెడ్డి, మిాజూరు.మల్లికార్జున్ రావు,మర్రి. పోలయ్య,కోకర్ల.మధు యాదవ్,కార్తికేయ మినరల్స్ అధినేత రాయపు సుబ్రహ్మణ్యం,కోట మండల టిడిపి పార్టీ ఉపాధ్యక్షులు మర్రి అనిల్, రఘురామిరెడ్డి,మారం రెడ్డి శ్రీధర్ రెడ్డి, కొని శెట్టి రమేష్,సర్పంచ్ ఇండ్ల వెంకట రమణమ్మ,పల్లె మల్లు వెంకట కృష్ణారెడ్డి, శ్రీరామ్ గురుస్వామి, ఉలవకాయల ప్రసాద్,కోట,వాకాడు,చిట్టమూరు మండలాల రాజకీయ నాయకులు,నల్లపరెడ్డి అభిమానులు, భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆత్మకూరులో పెద్దఎత్తున అభివృద్ధి పనులకు శ్రీకారం





ఫిబ్రవరి 9న నలుగురు మంత్రులచే అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభోత్సవాలు. మంత్రి ఆనం వెల్లడి.ఆగిపోయిన అన్ని పనులను తిరిగి ప్రారంభిస్తున్నాం.ఇది ఆరంభం మాత్రమే..భవిష్యత్‌లో మరింత వేగంగా ఆత్మకూరు అభివృద్ధిమంత్రి ఆనం రామనారాయణరెడ్డిఆత్మకూరు జనవరి 31. శ్రీ చక్ర.గత పదేళ్లుగా ఆత్మకూరు నియోజకవర్గంలో నిలిచిపోయిన అభివృద్ధి పనుల ప్రారంభానికి తిరిగి శ్రీకారం చుడుతున్నామని రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. ఫిబ్రవరి 9న ఆత్మకూరులో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాల నేపథ్యంలో శుక్రవారం ఉదయం నెల్లూరు కలెక్టరేట్ తిక్కన ప్రాంగణంలో ఇన్‌చార్జ్ కలెక్టర్ కార్తీక్ తో కలిసి వివిధ శాఖల అధికారులతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆత్మకూరు నియోజకవర్గంలో తన హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప గత పదేళ్లుగా ఎటువంటి అభివృద్ధి జరగలేదన్నారు. ఎక్కడ మొదలుపెట్టామో అక్కడే పనులన్నీ ఆగిపోయాయని, ఆ పనులన్నింటిని తిరిగి ప్రారంభించేందుకు తమ ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు. ఇందులో భాగంగా ఈనెల 9న నలుగురు మంత్రులతో ఆత్మకూరులో పెద్దఎత్తున అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయించనున్నట్లు చెప్పారు. మంత్రులు శ్రీ పొంగూరు నారాయణ, శ్రీ సత్య కుమార్ యాదవ్, శ్రీమతి సవిత, శ్రీ బీసీ జనార్ధన్ రెడ్డి, ప్రభుత్వ ఉన్నతస్థాయి అధికారులు ఈ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటున్నట్లు మంత్రి చెప్పారు. రాష్ట్రవ్యాపంగా టిడ్కో గృహాల సముదాయాలలో దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో రామాలయాల నిర్మాణానికి ముఖ్యమంత్రి అనుమతులు ఇచ్చారని, తొలుత ఆత్మకూరు టిడ్కో కాలనీ నుంచి ఆలయాల నిర్మాణానికి శ్రీకారం చుడుతున్నట్లు మంత్రి చెప్పారు. ఆత్మకూరుకు మంజూరైన బీసీ బాలికల గురుకుల పాఠశాలను తాత్కాలికకంగా పాలిటెక్నిక్ కళాశాలలో ప్రారంభించనున్నట్లు మంత్రి చెప్పారు. ఇందుకు అవసరమైన ఫర్నీచర్, ఎలక్ట్రికల్ సామాగ్రి, ఇతర సదుపాయాలను కలెక్టర్ నిధులు, దాతల సహకారంతో సమకూర్చినట్లు చెప్పారు. రూ. 9.6 కోట్ల తో ఆత్మకూరు పట్టణానికి తాగునీటి సరఫరా కోసం అమృత్-2 పథకానికి పనులు మొదలుపెట్టనున్నట్లు చెప్పారు. ఆధునీకరించిన ఆత్మకూరు ఆర్ అండ్ బి అతిథి గృహం ప్రారంభిస్తామన్నారు. ఆత్మకూరు ఆంజనేయ స్వామి విగ్రహం వద్ద నుంచి బైపాస్ రోడ్డు విస్తరణ, బ్యూటిఫికేషన్ పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు చెప్పారు. ఆత్మకూరు మండల కాంప్లెక్స్ వద్ద జడ్పీ నిధులు రూ.1.70కోట్లతో పంచాయతీరాజ్ అతిథి గృహం నిర్మాణానికి శంకుస్థాపన చేస్తామన్నారు. ఆత్మకూరు ప్రభుత్వ హైస్కూల్‌లో గౌరవ పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి గారి సహకారంతో విపిఆర్ ఫౌండేషన్ ద్వారా 107మంది వికలాంగులకు మోటరైజ్‌డ్ ట్రై సైకిల్స్ పంపిణీ చేయనున్నట్లు చెప్పారు.రూ.30లక్షలతో ఆత్మకూరు మున్సిపాలిటీకి లిఫ్ట్ సౌకర్యం కల్పించినట్లు చెప్పారు. రూ.2 కోట్లతో ఆత్మకూరు రిజర్వాయర్ బ్యూటిఫికేషన్ పనులు, నూడా నిధులు రూ.కోటితో రోడ్డు పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు చెప్పారు. ఆత్మకూరు జిల్లా ఆస్పత్రిలో బ్లడ్ బ్యాంక్ ప్రారంభానికి చర్యలు చేపట్టామని, వంద పడకల ఆసుపత్రి స్థాయిని కూడా పెంచేందుకు ఆరోగ్యశాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్తామని మంత్రి ఆనం చెప్పారు. ఫిబ్రవరి 9న ఆత్మకూరు నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి ఆయా శాఖల అధికారులు పూర్తి వివరాలతో సిద్ధం కావాలన్నారు. అందరి సమన్వయంతో అన్ని ఏర్పాట్లు త్వరగా పూర్తి చేసి మంత్రుల పర్యటనను విజయవంతం చేయాలని మంత్రి సూచించారు. ఉమ్మడి జిల్లాలో రూ.8400 కోట్ల అంచనాతో జల్‌జీవన్ మిషన్ పనులు.ఆత్మకూరు ప్రజల దాహార్తి శాశ్వత పరిష్కారమే లక్ష్యంగా అమృతధార-2 : మంత్రి ఆనంప్రతి గ్రామంలో ప్రతి ఇంటికి కొళాయి కనెక్షన్ ఇచ్చి స్వచ్ఛమైన మంచి నీటిని అందించడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చెప్పారు. జల్ జీవన్ మిషన్ పనులపై ఆర్‌డబ్ల్యుఎస్, ఇరిగేషన్, సోమశిల, తెలుగుగంగ ప్రాజెక్టు ఇంజనీరింగ్ అధికారులతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తాగునీటి సమస్యల పరిష్కారానికి తమ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ భగీరథ ప్రయత్నం చేస్తున్నారని మంత్రి అన్నారు. గ్రామీణ వ్యవస్థకు మెరుగులుదిద్దుతూ, తాగునీటి సౌకర్యాన్ని విస్తృతపరిచి ప్రతి గ్రామానికి, ప్రతి ఇంటికి తాగునీరు ఇవ్వడమే తమ ప్రభుత్వ ప్రధాన సంకల్పంగా మంత్రి చెప్పారు. గత ప్రభుత్వ పాలకులు కేంద్రప్రభుత్వం జల్‌జీవన్ మిషన్ ద్వారా మంజూరు చేసిన కోట్లాది రూపాయల నిధులను సద్వినియోగం చేసుకోలేదని, తాగునీటికి ప్రాధాన్యత ఇవ్వలేదన్నారు. 10 నుంచి 15శాతం ఇళ్లకు కూడా కొళాయి కనెక్షన్లు ఇవ్వలేదన్నారు. గత ప్రభుత్వంలో మంజూరైన జల్‌జీవన్ పనులను రద్దుచేసి కొత్త డిపిఆర్‌లు తయారుచేసి ప్రతి ఇంటికి నీరు అందించేలా అధికారులకు ఆదేశాలిచ్చినట్లు మంత్రి చెప్పారు. ఆర్‌డబ్ల్యుఎస్ ఈఈలు, డిఇలు స్థానిక ఎమ్మెల్యేలతో చర్చించి పనులను ప్రతిపాదించాలని సూచించారు. థర్డ్‌పార్టీ కన్సల్టెన్సీలను కూడా ఏర్పాటుచేశామని, అధికారుల సమన్వయంతో వీరు పూర్తిస్థాయిలో నివేదిక తయారుచేయనున్నట్లు చెప్పారు. ఈ నివేదికను కేంద్రప్రభుత్వానికి పంపి పనులు మొదలుపెట్టనున్నట్లు చెప్పారు. 2011 సెన్సస్ ప్రకారం జిల్లా జనాభా 20.09లక్షలు కాగా 2058లో 27.52లక్షలుగా అంచనావేసినట్లు మంత్రి చెప్పారు. సోమశిల, కండలేరు జలాశయాల నీటిని వినియోగించుకుని ఉమ్మడి నెల్లూరుజిల్లాలో 2058 సంవత్సరం జనాభా అవసరాలకనుగుణంగా నీటిని అందించేందుకు బృహత్తర ప్రణాళిక రూపొందించనున్నట్లు చెప్పారు.సోమశిల నుంచి 24 మండలాలకు 1.58 టిఎంసిలు, కండలేరు నుంచి 23 మండలాలకు 2.64 టిఎంసిల నీటిని తాగునీటి అవసరాలకు వినియోగించే ప్రయత్నం చేస్తున్నట్లు చెప్పారు. ఈ మేరకు ప్రతిపాదనలు పంపనున్నామన్నారు. ప్రజల తాగునీటి అవసరాలను తీర్చడం భారత రాజ్యాంగం కల్పించిన హక్కు అని పేర్కొన్న మంత్రి, జల్ జీవన్ మిషన్ పథకాన్ని సంపూర్ణంగా వినియోగించుని ప్రతి పల్లెకు నీరందిస్తామన్నారు. మరో మూడేళ్లలో శాశ్వతంగా తాగునీటి సమస్య పరిష్కరించడమే లక్ష్యంగా ఈ పథకాన్ని అమలుచేయనున్నట్లు చెప్పారు. అమృతధార-2 పేరుతో ఉమ్మడి నెల్లూరు జిల్లాలో రూ. 8400 కోట్లతో ప్రజల దాహార్తి శాశ్వతంగా తీర్చడానికి బృహత్తర ప్రణాళిక రూపొందిస్తున్నట్లు చెప్పారు. ఆత్మకూరు పట్టణాన్ని అందమైన పట్టణంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపడుతున్నట్లు మంత్రి పేర్కొన్నారు. ఇది ఆరంభం మాత్రమేనని రాబోయే కాలంలో మరింత ఎక్కువగా ఆత్మకూరులో అభివృద్ధి కార్యక్రమాలు చేపడ్తామని మంత్రి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సోమశిల ప్రాజెక్టు కమిటీ చైర్మన్ కేశవ్, ఆర్‌డబ్ల్యుఎస్, సోమశిల, తెలుగుగంగ, ఇరిగేషన్, ఆర్‌అండ్‌బి, నెల్లూరుమున్సిపల్ పబ్లిక్‌హెల్త్. పంచాయతీరాజ్ ఎస్ఇలు వెంకటరమణ, వెంకటరమణారెడ్డి, రాధాకృష్ణారెడ్డి, దేశ్‌నాయక్, గంగాధర్, మోహన్, అశోక్ కుమార్, జడ్పీ సీఈవో విద్యారమ, ఆఅఉూ రమేష్ నాథ్, ఆత్మకూరు ఆస్పత్రి సూపరెంటెండెంట్ ఐ. శేషరత్నం, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 5న వైయస్సార్సీపి "ఫీజుపోరు పోస్టర్" ను ఆవిష్కరించిన నంద్యాల జిల్లా అధ్యక్షులు మరియు పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని



కల్లూరు, జనవరి 31 (శ్రీచక్ర): నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి కార్యాలయం నందు విద్యార్థి విభాగం నాయకులు, వైఎస్ఆర్సిపి నాయకులతో కలిసి ×వైఎస్ఆర్సీపీ "ఫీజుపోరు" పోస్టర్ ను శుక్రవారం ఆవిష్కరించారు. విద్యార్థుల పక్షాన అండగా నిలుస్తూ చంద్రబాబు సర్కార్ పై నిరసనగా "ఫిబ్రవరి 5న" విద్యార్థులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి నంద్యాలోని ఉదయానంద హోటల్ దగ్గర నుంచి కలెక్టర్ ఆఫీస్ వరకు ర్యాలీగా వెళ్లి నంద్యాల జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందజేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ప్రతి విద్యార్థితో పాటు వారి తల్లిదండ్రులు మరియు వైఎస్సార్ సీపీ నాయకులు అందరు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి విభాగం నాయకులు, వైఎస్ఆర్సిపి అనుబంధం విభాగాల జిల్లా, మండల అధ్యక్షులు, వైయస్సార్సీపీ కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.

## భారతీయ సంస్కృతి అన్ని సంస్కృతులకు మాతృక

### డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తితిదే

### ఘనంగా ముగిసిన తితిదే ధార్మిక కార్యక్రమాలు





ఆదోని, జనవరి 31 (శ్రీచక్ర): ప్రపంచంలోని అన్ని సంస్కృతులకు మాతృక భారతీయ సంస్కృతిఅని,అటువంటి భారతీయ సంస్కృతిని కులాలకు అతీతంగా,మతాలకు అతీతంగా అందరూ ఆచరించడమంటే దేశ ప్రతిష్టను పెంచడమే నని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆదోని పట్టణం, మేదరగేరిలో వెలసిన శ్రీ మల్లాలమ్మ దేవస్థానం నందు గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక, ఆధ్యాత్మిక , సాంస్కృతిక కార్యక్రమాలు శుక్రవారం కుంకుమార్చన కార్యక్రమంతో ముగిశాయి. ఈ సందర్భంగా జరిగిన ధార్మిక సభా కార్యక్రమంలో పలువురు ధార్మిక ప్రముఖులు ప్రసంగించారు. మూడు రోజులపాటు శ్రీమద్రామాయణం మహాభారతం భగవద్గీతలపై గీతాప్రచారకులు యం. నాగరాజు స్వామి చేసిన ధార్మిక ప్రవచనాలు భక్తులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో తితిదే ధర్మ ప్రచార మండలి సభ్యులు ఎన్.భీమిరెడ్డి, మల్లాలమ్మ ఆలయ కమిటీ నిర్వాహకులు తిరుమలేశ్, యం.ఎస్. రాజు, యం.బి.బాబు, యుం.బి.రఘు, యం.ఎస్.రఘు, యం.ఎస్. బాబు, యం.బి. నరేశ్, రామాంజనేయులు, తిమ్మప్ప, రాజు ధర్మ ప్రచారకులు మహేశ్ శర్మ, సీతారాములు, సత్యనారాయణ, హరిసర్వోత్తమ రెడ్డి, సోమిరెడ్డి, భీమలింగేశ్వర రెడ్డి, వి.హిం.ప. మహిళా మండలి ప్రముఖులు రాధారెడ్డి, అరుణా రెడ్డి, లలితమ్మ, లక్ష్మీ, అనుపమ, నాగరత్నమ్మతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఎస్సై శివాంజల్ కు శుభాకాంక్షలు.. జనసేన ఇన్ చార్జ్ లక్ష్మన్న



మంత్రాలయం, జనవరి 31(శ్రీచక్ర) : మంత్రా లయం ఎస్సైగా బాధ్య తలు చేపట్టిన శివాంజల్ కు మంత్రా లయం నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్ చార్జ్ వాల్మీకి లక్ష్మన్న శుక్రవారం శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్సై శివాంజల్ ను కలిసి పూలమాలతో సత్కరించి, శాలువతో సన్మానించారు. కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాల తో ఉండాలని రాఘవేంద్ర స్వామిని ప్రార్థిస్తున్నానని, రాఘవేంద్ర స్వామి ఆశీస్సులు మీ పైన మీ కుటుంబ సభ్యుల పైన ఉండి మిమ్మల్ని చల్లగా చూడాలని అన్నారు.

## జనసైనికుడి ద్విచక్ర వాహనానికి ఆర్థిక సహాయం -జనసేన ఇన్ చార్జ్ లక్ష్మన్న



మంత్రాలయం, జనవరి 31(శ్రీచక్ర) : పెద్దకడబూరు మండలం జనసేన పార్టీ మండల అధ్యక్షుడు జి.బజా రప్పకు, మంత్రాలయం నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్ చార్జ్ వాల్మీకి లక్ష్మన్న శుక్రవారం హీరో హోండా షైన్ ద్విచక్ర వాహనానికి ఆర్థిక సహాయం అందజేశారు. హోండా షో రూం నుంచి తెచ్చిన కొత్త ద్విచక్ర వాహనాన్ని లక్ష్మన్న చేతుల మీదుగా ప్రారంభించారు.ఆర్థిక సాయం చేసిన ఆయనకు కృతజ్ఞతలు తెలుపారు. కార్యక్రమంలో పెద్ద కడబూర్ మండలం, జాలాడి గ్రామ జనసేన కార్యకర్తలు ఎం హనుమంతు, జే ప్రభుదాస్, ఎం సుదర్శనం, ఎం చిన్న ఈరన్న పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ లను ఘనంగా సన్మానించిన కేటీఆర్



హైదరాబాద్, జనవరి 31 (శ్రీచక్ర): వనపర్తి మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ ను ఘనంగా సన్మానించి అభినందిచారు. మున్సిపల్ పాలకవర్గాలు ముగిసిన సందర్భంగా రాష్ట్రంలోని అన్ని మున్సిపల్ చైర్మన్ లను, వైస్ చైర్మన్ లను శుక్రవారం హైదరాబాద్ తెలంగాణ భవన్ లో భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలలో నగర పాలికల్లో అద్భుతమైన అభివృద్ధి కేసీఆర్ అధ్యక్షతన జరిగిందని భారత దేశంలోనే తెలంగాణ మున్సిపాలిటీలు గ్రామపంచాయతీలు ఆదర్శంగా నిలిచి దేశంలో ఎక్కువ సంఖ్యలో అవార్డులను పొందాయని ఇందుకు మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్ల పాత్ర ఎంతో గొప్పదని ఇలాంటి స్ఫూర్తి మునుముందు కొనసాగాలని అనునిత్యం ప్రజల్లో ఉండి ప్రజలకు సేవ చేస్తూ రానున్న కాలంలో మంచి భవిష్యత్తు పొందాలని ఆశీర్వదించారు. కార్యక్రమంలో శాసనమండలి డిప్యూటీ స్పీకర్ మధుసూదన్ రావు, మాజీ మంత్రులు మహమూద్ అలీ, శ్రీనివాస్ గౌడ్, జగదీశ్వర్ రెడ్డి, మల్లారెడ్డి, సత్యవతి రాథోడ్, తెలంగాణ భవన్ ఇంచార్జ్ రావుల చంద్రశేఖర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్ లో పాల్గొన్నారు.

## విద్యా వ్యవస్థ బలోపేతానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి


### నగరపాలక కమిషనర్, నియోజకవర్గ నోడల్ అధికారి ఎస్.రవీంద్ర బాబు



కర్నూలు, జనవరి 31 (శ్రీచక్ర): రాష్ట్రంలో విద్యా వ్యవస్థ బలోపేతానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సాధించిందని నగరపాలక కమిషనర్, నోడల్ అధికారి ఎస్.రవీంద్ర బాబు అన్నారు. శుక్రవారం దామోదరం సంజీవయ్య స్మారక మున్సిపల్ హైస్కూల్, మామిదాలపాడు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను పరిశీలించి, నమోదు ప్రక్రియను ఆరా తీశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 117 ఉపసంహరణలో భాగంగా, విద్యార్థుల సంఖ్య బట్టి పాఠశాలల క్లస్టర్లుగా వర్గీకరణ చర్యలు తీసుకుంటుందని, కర్నూలు నియోజకవర్గానికి సంబంధించి 10 క్లస్టర్లుగా విభజించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. ప్రతి క్లస్టర్‌కి ఒక ప్రధానోపాధ్యాయులు ఉంటారన్నారు. కార్యక్రమంలో అర్బన్ ఎంఈఓ-2 విజయకుమారి, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పాల్గొన్నారు.

## ఉడిపి క్షేత్రాన్ని సందర్శించిన పీఠాధిపతులు

మంత్రాలయం, జనవరి 31(శ్రీచక్ర) :ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠం పీఠాధిపతులు శ్రీ సుభుదేంద్రతీర్థులు శుక్రవారం కర్నాటక రాష్ట్రంలోని ఉడిపి క్షేత్రాన్ని సందర్శించారు. ఉడిపి చేరుకున్న ఆయనకు ఉడిపి శ్రీ కృష్ణ మఠం పీఠాధిపతి శ్రీ సుగుణేంద్ర తీర్థులు, జూనియర్ పీఠాధిపతి శ్రీ సుశ్రీంద్ర తీర్థలు సాంప్రదాయ పద్ధతిలో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం మంత్రాలయం శ్రీ మఠం పీఠాధిపతులు శ్రీ సుభుదేంద్రతీర్థులు ఉడిపి క్షేత్రంలో శ్రీ కృష్ణుడిని దర్శించుకున్నారు. అనంతరం పీఠాధిపతులను శేషవస్త్రం ఫల పుష్పాలు, జ్ఞాపికను ఇచ్చి ఘనంగా సత్కరించి.



# స్పోర్ట్స్ న్యూస్

## సచిన్‌కు లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు.. ప్రకటించిన బీసీసీఐ..



టీమిండియా దిగ్గజ క్రికెటర్, మాజీ కెప్టెన్ సచిన్ టెండూల్కర్‌కు బీసీసీఐ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డును ప్రకటించింది. శనివారం బీసీసీఐ వార్షిక కార్యక్రమంలో సచిన్‌ను అవార్డుతో సత్కరించనున్నది. సీకే నాయుడు లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డుకు సచిన్‌ను ఎంపిక చేసినట్లు బీసీసీఐ వర్గాలు తెలిపాయి. భారత క్రికెట్‌కు దిగ్గజ ఆటగాడు అందించిన సేవలు అమోఘమని పేర్కొన్నాయి. ఈ పురస్కారాన్ని స్వీకరించనున్న 31వ ఆటగాడు సచిన్ టెండూల్కర్ కావడం విశేషం. గతంలో మాజీ హెడ్‌కోచ్ రవిశాస్త్రి, లెజెండరీ వికెట్ కీపర్ ఫరూక్ ఇంజినీర్ సహా పలువురు ఈ అవార్డును అందుకున్నారు. 1994లో భారత జట్టు తొలి కెప్టెన్ కర్నల్ సీకే నాయుడు గౌరవార్థం ఈ అవార్డును బీసీసీఐ తీసుకువచ్చింది. సీకే నాయుడు 1916 నుంచి 1963 వరకు సుదీర్ఘంగా 47 సంవత్సరాల పాటు ఫస్ట్‌క్లాస్‌లో కొనసాగారు. ఇది ప్రపంచ రికార్డు కావడం విశేషం.ఇంటర్నేషనల్ క్రికెట్ అత్యధిక పరుగులు చేసిన ఏకైక ఆటగాడు సచిన్. సెంచరీల్లోనూ సెంచరీ కొట్టిన ఏకైక ఆటగాడు. టెస్ట్ క్రికెట్‌తో పాటు, వన్డే ఫార్మాట్‌లోనూ సచిన్ అనేక రికార్డులు నెలకొల్పాడు. అతను వన్డేల్లో 44.83 సగటుతో 18,426 పరుగులు చేయగా.. ఇందులో 49 సెంచరీలు, 96 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ఇక టెస్ట్‌ల్లో 53.78 సగటుతో 15,921 పరుగులు చేశాడు. ఇందులో 51 సెంచరీలు, 68 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. తన కెరియర్‌లో కేవలం ఒకే ఒక టీ20 ఇంటర్నేషనల్ మ్యాచ్ ఆడాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక పరుగులు ఆటగాడు సచిన్ టెండూల్కర్. భారత్ తరఫున మొత్తం 664 మ్యాచ్‌లు ఆడాడు. 48.52 సగటుతో 34,357 పరుగులు చేశాడు. వీటిలో 100 సెంచరీలు, 164 హాఫ్ సెంచరీలు ఉన్నాయి.సచిన్ కేవలం అద్భుతంగా పరుగులు సాధించడమే కాకుండా క్రికెట్‌కు ఐకాన్‌గా మారాడు. 1989లో 16 సంవత్సరాల వయసులో పాకిస్తాన్‌తో జరిగిన టెస్ట్ మ్యాచ్‌లో అరంగేట్రం చేశాడు. రెండు దశాబ్దాల పాటు భారత జట్టుకు విశేష సేవలు అందించాడు. 2011లో వరల్డ్ కప్ గెలిచిన జట్టులో సచిన్ సభ్యుడు కాగా.. కప్‌ని గెలువడంలోనూ తన వంతు పాత్ర పోషించాడు. సచిన్ తన బ్యాట్‌తో ప్రపంచవ్యాప్తంగా ప్రముఖ బౌలర్లు సైతం వణికించాడు. దివంగత షేన్ వార్న్ నుంచి ముత్తయ్య మురళీధరన్ వరకు అందరూ సచిన్‌ను ప్రశంసించారు. ఏ సమయంలోనైనా మ్యాచ్ గమనాన్ని మార్చగల సత్తా సచిన్లో ఉందని చెప్పారు. అలాగే, పలువురు ప్రముఖ బౌలర్లు సైతం సచిన్‌కు బౌలింగ్ చేయడం కష్టమని పనిగా చెప్పారు. పోటీ జట్లు సచిన్‌ను అవుట్ చేసేందుకు ప్రత్యేకంగా ప్రణాళిక రూపొందించేవి. అవార్డుకు ఎంపికైన సచిన్ టెండూల్కర్‌కు పలువురు క్రికెటర్లతో పాటు అభిమానులు సైతం సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు తెలిపారు

## ఈ ఎక్స్‌ట్రాలే వద్దురా చిన్నోడా.. కోహ్లీ ఫ్యాన్స్ ఫైర్!

ప్రతిష్టాత్మక రంజీ ట్రోఫీలో టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ వికెట్ తీసిన రైల్వేస్ బౌలర్ హిమాన్షు సాంగ్వాన్‌పై అతని అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 12 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత దేశవాళీ క్రికెట్‌లో అడుగుపెట్టిన విరాట్ కోహ్లీని హిమాన్షు సాంగ్వాన్ స్టన్నింగ్ ఇన్‌స్వింగర్‌తో క్లీన్ బౌల్డ్ చేసిన విషయం తెలిసిందే. కోహ్లీని ఔట్ చేసిన ఆనందంలో హిమాన్షు సాంగ్వాన్ కాస్త అతిగా సంబరాలు చేసుకున్నాడు. ఈ సెలెబ్రేషన్సే కోహ్లీ ఫ్యాన్స్‌కు నచ్చడం లేదు.దాంతో సోషల్ మీడియా వేదికగా అతనిపై విమర్శలు గుప్పిస్తున్నారు. ఓవైపు విరాట్ కోహ్లీ వికెట్ తీసినందుకు అభిమానిస్తూనే సంబరాలు ఎక్కువయ్యాయని చురకలంటిస్తున్నారు. 'ఈ ఎక్స్‌ట్రాలే వద్దురా చిన్నోడా'అని కామెంట్ చేస్తున్నారు. మరికొందరు అయితే కోహ్లీని ఔట్ చేసాడనే బాధతో అతనిపై ఘాటు విమర్శలు చేస్తున్నారు. అతని ఫ్యామిలీని బండ బూతులు తిడుతున్నారు.అందుబాటులో ఉన్న స్టార్ ఆటగాళ్లంతా దేశవాళీ క్రికెట్ ఆడాలనే బీసీసీఐ రూల్ పెట్టడంతో విరాట్ కోహ్లీ రంజీ ట్రోఫీ బరిలోకి దిగిన విషయం తెలిసిందే. ఢిల్లీ తరఫున రైల్వేస్‌తో గురువారం ప్రారంభమైన మ్యాచ్‌లో కోహ్లీ బరిలోకి దిగాడు. సుదీర్ఘ విరామం తర్వాత కోహ్లీ.. దేశవాళీ క్రికెట్ ఆడుతుండటంతో స్టేడియానికి ప్రేక్షకులు పోటెత్తారు. అంతర్జాతీయ మ్యాచ్ తరహాలోనే భారీ సంఖ్యలో హాజరయ్యారు.ఈ మ్యాచ్‌లో ఢిల్లీ టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకోవడంతో తొలి రోజు కోహ్లీకి బ్యాటింగ్ చేసే అవకాశం రాలేదు. ముందుగా బ్యాటింగ్ చేసిన రైల్వేస్ తొలి ఇన్నింగ్స్‌లో 241 పరుగులకు ఆలౌటైంది. అనంతరం ఢిల్లీ బ్యాటింగ్ చేపట్టగా.. కోహ్లీ నాలుగో స్థానంలో క్రీజులోకి వచ్చాడు. 15 బంతులు ఆడిన కోహ్లీ ఓ ఫోర్ సాయంతో 6 పరుగులే చేసి వెనుదిరిగాడు.హిమాన్షు సంగ్వాన్ వేసిన అద్భుతమైన ఇన్‌స్వింగర్‌ను కోహ్లీ కవర్ డ్రైవ్ ఆడే ప్రయత్నం చేశాడు. కానీ బంతిని అంచనా వేయడంలో విఫలమై మూల్యం చెల్లించుకున్నాడు. బ్యాట్‌ను మిస్సైన బంతి.. ప్యాడ్ గ్యాప్ నుంచి దూసుకెళ్లి ఆఫ్ సైడ్ వికెట్‌ను లేపేసింది. ఈ డెలివరీకి కోహ్లీ బిత్తరపోయాడు. నిరాశగా పెవిలియన్ చేరాడు. మరోవైపు హిమాన్షు మాత్రం గట్టిగా అరుస్తూ సంబరాలు చేసుకున్నాడు. స్టార్ బ్యాటర్‌ను ఔట్ చేశాననే ఆనందంలో అతను ఎగిరి గంతేసాడు.అయితే ఈ సెలెబ్రేషన్స్‌ను కోహ్లీ ఫ్యాన్స్ జీర్ణించుకోలేకపోతున్నారు. ఓ స్టార్ బ్యాటర్ పట్ల గౌరవం లేకపోతే ఎలా? అని ప్రశ్నిస్తున్నారు. రోహిత్ శర్మను ఔట్ చేసిన జమ్మూ కశ్మీర్ బౌలర్‌ను చూసి నేర్చుకోవాలని హితవు పలుకుతున్నారు. అయితే హిమాన్షు సాంగ్వాన్ అసలు సోషల్ మీడియా ఖాతా ఏంటో తెలియక.. ఇతరులను ట్యాగ్ చేస్తూ విమర్శలు గుప్పిస్తున్నారు. ప్రస్తుతం ఈ వ్యవహారం నెట్టింట హాట్ టాపిక్‌గా మారింది. రెండో రోజు ఆట ప్రారంభానికి ముందే హిమాన్షు సాంగ్వాన్ తన ఇన్‌స్టాగ్రామ్ ప్రొఫైల్‌ను హైడ్ చేసుకున్నాడు. కోహ్లీ వికెట్ తీస్తానని ముందే ఊహించి అతను ఈ పని చేసినట్లు తెలుస్తోంది.




## షట్.. జస్ట్ మిస్ - పుజార్ 99, బదోని 99, రహానె 96

సెంచరీకి ఒక్క పరుగు దూరంలో ఔటైతే ఏ బ్యాటర్‌కైనా ఆ బాధ వర్ణనాతీతం. తాజాగా జరుగుతోన్న రంజీ ట్రోఫీలో పలువురు క్రికెటర్లకు ఈ దురదృష్టమే వెంటాడింది. పుజరా, బదోని, రహానె అంతా పరుగు తేడాతో సెంచరీని మిస్ చేసుకున్నారు.రంజీ ట్రోఫీ 2024-25లో భాగంగా రాజ్‌కోట్ వేదికగా అసోం - సౌరాష్ట్ర మధ్య మ్యాచ్ జరుగుతోంది. ఈ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్ లో సౌరాష్ట్ర ప్లేయర్ పుజారా ఒక్క పరుగు తేడాతో శతకాన్ని చేజార్చుకున్నాడు. 167 బంతుల్లో 10 ఫోర్ల సాయంతో 99 పరుగులు చేసిన అతడు.. సరిగ్గా 99 పరుగుల వద్ద ముక్తర్ హూస్సేన్ బౌలింగ్‌లో పెవిలియన్ చేరాడు. దీంతో అతడికి 67వ ఫస్ట్ క్లాస్ సెంచరీ మిస్ అయింది.మరోవైపు మేఘాలయతో జరుగుతోన్న మ్యాచ్ లోనూ ఇదే జరిగింది. ముంబయి కెప్టెన్ అజింక్య రహానే కూడా తృటిలో సెంచరీని కోల్పోయాడు. రెండో ఇన్నింగ్స్‌లో నఫీస్ సిద్ధిక్ బౌలింగ్‌లో భారీ షాట్‌కు ప్రయత్నించి 96 పరుగుల దగ్గర వికెట్‌ను కోల్పోయాడు. దిల్లీ కెప్టెన్ బదోనీ కూడా రైల్వేస్ తో జరుగుతోన్న మ్యాచ్ లో 99 పరుగుల వద్ద ఔటయ్యాడు. ఇదే మ్యాచ్ లో కోహ్లీ దారుణంగా 6 పరుగులతో నిరాశపరిచాడు.పుజారా విషయానికొస్తే.. కెరీర్ లో ఇప్పటివరకు 276 ఫస్ట్‌క్లాస్ మ్యాచ్‌లు ఆడగా.. 51.89 సగటుతో 21174 పరుగులు చేశాడు. ఇందులో 66 శతకాలు, 80 అర్ధ శతకాలు ఉన్నాయి. టెస్టు క్రికెట్‌లో 103 మ్యాచ్‌లు ఆడి 7195 పరుగులు చేశాడు. అందులో 19 శతకాలు, 35 అర్ధ శతకాలు ఉన్నాయి. చివరగా 2023లో టీమిండియా తరఫున ఆస్ట్రేలియాపై జరిగిన డబ్ల్యూటీసీ ఫైనల్ లో ఆడాడు.



## ఫైనల్‌లో యువ భారత్.. ఫిబ్రవరి 2న దక్షిణాఫ్రికాతో టీమిండియా ఫైట్..!



కౌలాలంపూర్ వేదికగా జరిగిన అండర్-19 వుమెన్స్ టీ20 ప్రపంచకప్‌లో యువ భారత్ ఫైనల్‌లోకి ప్రవేశించింది. ఇంగ్లాండ్‌తో జరిగిన రెండో సెమీ ఫైనల్‌లో ఇంగ్లాండ్‌ను తొమ్మిది వికెట్ల తేడాతో టీమిండియా ఓడించింది. 114 పరుగుల విజయలక్ష్యంతో బరిలోకి దిగిన టీమిండియా.. మరో ఐదు ఓవర్లు మిగిలి ఉండగానే.. ఘన విజయం సాధించింది. ఫిబ్రవరి 2న ఆదివారం దక్షిణాఫ్రికాతో టీమిండియా తలపడనున్నది.మొదట బ్యాటింగ్ చేసిన ఇంగ్లాండ్.. నిర్ణీత 20 ఓవర్లలో ఎనిమిది వికెట్ల నష్టానికి 113 పరుగులు చేసింది. టీమిండియా బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేసి ఇంగ్లిష్ జట్టును తక్కువ స్కోర్‌కే పరిమితం చేశారు. ఆ తర్వాత బరిలోకి దిగిన టీమిండియా వికెట్ నష్టపోయి 15 ఓవర్లలోనే 117 పరుగులు చేసి ఫైనల్‌లోకి అడుగుపెట్టింది. లక్ష్య చేధనలో కమలిని-త్రిష జోడీ టీమిండియాకు మంచి శుభారంభం అందించింది. ఇద్దరు తొలి వికెట్‌కు 60 పరుగుల భాగస్వామ్యాన్ని నెలల్పారు. ఫోబ్ బ్రెట్ బౌలింగ్ త్రిష అవుట్ అయ్యింది. 29 బంతుల్లో 35 పరుగులు చేసింది. త్రిష తొలి సూపర్ సిక్స్ మ్యాచ్‌లో సెంచరీ చేసిన తొలి బ్యాట్స్‌వుమెన్‌గా నిలిచింది. ఆ తర్వాత కమలిని, సానిక చల్కే జోడీ టీమిండియా విజయాన్ని ఖరారు చేశారు. భారత్ ఐదు ఓవర్లు మిగిలి ఉండగానే విజయం సాధించింది. కమలిని 50 బంతుల్లో 56 పరుగులతో రాణించింది. సానికా 12 బంతుల్లో ఒక ఫోర్ సహాయంతో 11 పరుగులు చేసి అజేయంగా నిలిచింది.ఇంగ్లాండ్ టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ ఎంచుకుంది. డేవినా పెర్రిన్, కెప్టెన్ అబి నార్గ్రోవ్ తప్ప ఇతర బ్యాటర్స్ రాణించలేకపోయారు. పెర్రిన్ 40 బంతుల్లో ఆరు ఫోర్లు, రెండు సిక్సర్లతో 45 పరుగులు చేయగా, నార్గ్రోవ్ 25 బంతుల్లో మూడు ఫోర్లు, ఓ సిక్సర్‌తో 30 పరుగులు చేసింది. పారుణిక సిసోడియా, వైష్ణవి శర్మ బంతితో ఆకట్టుకున్నారు. ఇద్దరు చెరో మూడు వికెట్ల పడగొట్టారు. ఆయుషి శుక్లాకు రెండు వికెట్లు దక్కాయి.

## విరాట్ విఫలం.. 6 రన్స్‌కే క్లీన్‌బౌల్డ్



న్యూఢిల్లీ: పుష్కరకాలం తర్వాత దేశవాళీలో పునరాగమనం చేసిన టీమ్‌ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ తీవ్ర నిరాశపరిచాడు. రంజీ మ్యాచ్‌లో రైల్వేస్‌తో జరుగుతున్న మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యాడు. యశ్ ధూల్ ఔట్ కావడంతో సెకండ్ డౌన్‌లో క్రీజ్‌లోకి వచ్చిన కోహ్లీ కేవలం 6 పరుగులు చేసి పెవిలియన్‌కు వెనుతిరిగాడు. స్వంగ్వాన్ బౌలింగ్‌లో క్లీన్‌బౌల్డ్ అయ్యాడు. దీంతో విరాట్ బ్యాటింగ్ చూడ్డానికి వచ్చిన ఫ్యాన్స్‌ను నిరాశపరిచాడు.అంతకుముందు విరాట్‌ను చూసేందుకు వచ్చిన ప్రేక్షకులతో స్టేడియం పూర్తిగా నిడింపోయింది. కోహ్లీ బ్యాంటింగ్‌కు వస్తుండగా అభిమానులు నినాదాలతో హోరెత్తించారు. అయితే తక్కువ రన్స్‌కే ఔటవడంతో నిరాశతో స్టేడియం నుంచి వెనుతిరిగారు. కాగా, ఢిల్లీ వెంటవెంటనే 4 వికెట్లు కోల్పోవడంతో చిక్కులో పడింది. ప్రస్తుతం 30 ఓవర్లు ముగిసే సరికి 101 రన్స్ చేసింది. మరో 140 పరుగులు వెనకపడి ఉంది.

## భారత అమ్మాయిలు ధనాధన్.. ఫైనల్ కు అర్హత

అండర్-19 మహిళల టీ20 వరల్డ్ కప్ లో భారత అమ్మాయిలు ఫైనల్ కు అర్హత సాధించారు. ప్రస్తుతం జరిగిన సెమీ ఫైనల్ లో.. 114 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన మన అమ్మాయిలు .. 9 వికెట్ల తేడాతో గెలుపొందారు. 15 ఓవర్లలో వికెట్ నష్టానికి 117 పరుగులు చేశారు.భారత బ్యాటర్లలో జి కమలిని 50 బంతుల్లో 8 ఫోర్లతో అజేయ 56 పరుగులు చేసింది. తెలుగమ్మాయి గొంగడి త్రిష 29 బంతుల్లో 5 ఫోర్ల సాయంతో 35 రన్స్ సాధించింది. సానికా చాల్కే 12 బంతుల్లో 1 ఫోర్ సాయంతో 11 పరుగులు చేసింది. ఫోబ్ బ్రెట్.. త్రిష వికెట్ తీసింది.అంతకుముందు మొదట బ్యాటింగ్ చేసిన ఇంగ్లాండ్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 113 పరుగులు చేసింది. డేవినా పెర్రిన్ (40 బంతుల్లో 45 - 6 ఫోర్లు, 2 సిక్స్ లు), అబి నోర్రోవ్ (25 బంతుల్లో 30 - 3 ఫోర్లు, ఓ సిక్స్) మెరుగ్గా రాణించారు.జెమిమా స్పెన్స్ (9), చార్లొట్టే స్టబ్స్ (4), ప్రిషా థానావాలా (2), అము సురెన్ కుమార్ (14), టిల్లీ కొర్టీన్ కొలెమాన్(7 నాటౌట్) విఫలమయ్యారు. భారత బౌలర్లలో వైష్ణవి శర్మ 3 వికెట్లు పడగొట్టగా, పరునికా 3 వికెట్లు తీసింది. ఆయుషి 2 వికెట్లు పడగొట్టింది.ఈ ప్రపంచ కప్ లోని మరో సెమీస్ మ్యాచ్ లో ఆస్ట్రేలియా జట్టుపై సౌతాఫ్రికా విజయం సాధించింది. ఆస్ట్రేలియా నిర్దేశించిన 105 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని 18.1 ఓవర్లలో ఐదు వికెట్లు కోల్పోయి ఛేదించింది. 106 పరుగులు చేసింది. అంతకుముందు సౌతాఫ్రికా బౌలర్ ఆష్లే వాన్ వైక్ (4/17) ఆసీస్ ను దెబ్బ తీశాడు.



# దోమలకు ఇష్టమైన బ్లడ్ గ్రూప్ ఏది? ఎవరిని ఎక్కువగా కుడతాయి?



దోమలు ఎవరిని ఎక్కువగా కుడతాయి అనే ప్రశ్న చాలా మందికి ఉంటుంది. ప్రత్యేకించి వేసవి, వర్షా కాలంలో ఈ ప్రశ్న మరింత ప్రాముఖ్యతను సంతరించుకుంటుంది. అసలు దోమలు ఎందుకు కుడతాయి? ఏ రకమైన వ్యక్తులను ఎక్కువగా ఆకర్షిస్తాయి? అనే ప్రశ్నలకు సమాధానాలు వెతకడం ఆసక్తికరంగా ఉంటుంది. దోమల కాటు వల్ల మలేరియా, డెంగ్యూ వంటి ప్రమాదకరమైన వ్యాధులు వ్యాపిస్తాయి. కాబట్టి దోమల నుండి రక్షించుకోవడం చాలా ముఖ్యం దోమలు ఎందుకు కుడతాయి? దోమలు మన రక్తాన్ని తాగి జీవిస్తాయి. అవి మన శరీరంలోని కార్బన్ డయాక్సైడ్ వాసనను గ్రహించి మన వైపు ఆకర్షితమవుతాయి. అంతేకాకుండా మన శరీర ఉష్ణోగ్రత, చర్మం మీద ఉండే లాక్టిక్ యాసిడ్, మరియు విడుదలయ్యే కొన్ని రకాల రసాయన పదార్థాల వల్ల కూడా దోమలు ఆకర్షితమవుతాయి. ంశ్రీబనీ సూర్య సేనలో ఆ ఇద్దరూ ఔట్ – వారికి ఛాన్స్, తుది జట్టు..!! దోమలకు ఇష్టమైన బ్లడ్ గ్రూప్ ఏది?ాలా మందికి దోమలు ఒక రకమైన బ్లడ్ గ్రూప్ వారిని ఎక్కువగా కుడతాయి అని భావిస్తారు. అయితే ఈ విషయంపై పరిశోధకుల అభిప్రాయాలు విభిన్నంగా ఉన్నాయి. కొంతమంది పరిశోధకులు ా బ్లడ్ గ్రూప్ ఉన్న వ్యక్తులను దోమలు ఎక్కువగా కుడతాయని చెప్పగా, మరికొందరు ః బ్లడ్ గ్రూప్ ఉన్న వ్యక్తులను దోమలు తక్కువగా కుడతాయని చెబుతున్నారు. "చికెన్‌లో ఈ నాలుగు పార్ట్స్ అస్సలు తినొద్దు.. తిన్నారో అంతే సంగతి!" దోమలు ఎవరిని ఎక్కువగా కుడతాయి? శారీరకంగా చురుకుగా ఉండే వ్యక్తులు ఎక్కువ కార్బన్ డయాక్సైడ్‌ను వెలువరిస్తారు కాబట్టి వారిని దోమలు ఎక్కువగా ఆకర్షిస్తాయి. గర్భిణీ స్త్రీల శరీర ఉష్ణోగ్రత కొంచెం ఎక్కువగా ఉంటుంది. అంతేకాకుండా వారు ఎక్కువగా కార్బన్ డయాక్సైడ్‌ను వెలువరిస్తారు కాబట్టి వారిని దోమలు ఎక్కువగా ఆకర్షిస్తాయి. వ్యాయామం చేసిన తర్వాత శరీర ఉష్ణోగ్రత పెరుగుతుంది మరియు ఎక్కువ కార్బన్ డయాక్సైడ్ వెలువడుతుంది. అందుకే వ్యాయామం చేసిన వ్యక్తులను దోమలు ఎక్కువగా కుడతాయి. మన లాలాజలంలో ఉండే కొన్ని రకాల పదార్థాలు దోమలను ఆకర్షిస్తాయి. చర్మం మీద ఉండే కొన్ని రకాల బ్యాక్టీరియా దోమలను ఆకర్షిస్తాయి. పోలవరంపై కేంద్రం సంచలన ప్రకటన। 5 దోమల కాటు నుండి ఎలా రక్షించుకోవాలి? జనీబీ "టాబ్లెట్లు వేసుకుంటున్నారా? ఈ ఒక్క పనిమాత్రం చేయొద్దు" దోమల నివారణ మందులు చర్మం మీద లేదా దుస్తులపై పూసుకోవడం వల్ల దోమల నుండి రక్షణ పొందవచ్చు. దోమల నిరోధక ద్రవ్యాలు ఉన్న దుస్తులు ధరించడం మంచిది. ఇంటిలో జాలీ ప్రదేశాలను వాడటం ద్వారా దోమలను నివారించవచ్చు. వేసవి, వర్షా కాలంలో వీలైనంత వరకు ఇంట్లోనే ఉండండి. సాయంత్రం వేళల్లో బయటకు వెళ్లేటప్పుడు దీర్ఘచీర దుస్తులు ధరించండి. శరీరంలో ఎక్కడైనా దోమ కుట్టినట్లు అనిపిస్తే వెంటనే దానిని గోరుతో గీయకూడదు. దోమల కాటు వల్ల మలేరియా, డెంగ్యూ వంటి ప్రమాదకరమైన వ్యాధులు వ్యాపిస్తాయి. కాబట్టి దోమల నుండి రక్షించుకోవడం చాలా ముఖ్యం. గమనిక: ఈ సమాచారం కేవలం సాధారణ సమాచారం కోసం మాత్రమే. ఏదైనా ఆరోగ్య సమస్య ఉంటే వైద్యుడిని సంప్రదించండి.

# చికెన్‌లో ఈ నాలుగు పార్ట్స్ అస్సలు తినొద్దు.. తిన్నారో అంతే సంగతి!

చికెన్ అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉన్న ప్రోటీన్-రిచ్ ఫుడ్. ఇది కండరాల నిర్మాణం , మరమ్మత్తుకు, బరువు నిర్వహణకు సహాయపడుతుంది. ఎముకలను బలపరుస్తుంది. రోగనిరోధక శక్తిని పెంచుతుంది. కొలెస్ట్రాల్ కలిగి ఉంటుంది, ఇది గుండె ఆరోగ్యానికి మంచిది. మెదడు పనితీరును మెరుగుపరుస్తుంది. అయితే, చికెన్‌లో కొన్ని భాగాలు తింటే వాటిలో ఉండే హానికరమైన పదార్థాలు మన శరీరంలోకి చేరి అనారోగ్య సమస్యలను కలిగిస్తాయి. కనుక వాటిని తినకపోవడమే మంచిదని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. చికెన్ మెడ: చాలామంది కోడి మెడ భాగాన్ని ఇష్టంగా తింటారు. ఎందుకంటే దీనికి రుచి ఎక్కువగా ఉంటుంది. అయితే ఈ భాగంలో కోడి శోషరస వ్యవస్థ ఉంటుంది. ఇది శరీరంలోని వ్యర్థాలు, బ్యాక్టీరియాలను బయటకు పంపుతుంది. ఈ భాగంలో విషతుల్య పదార్థాలు కోడి శరీరంలో చేరే ప్రమాదం ఉంది. ఈ భాగాన్ని తింటే, వాటిలో ఉండే హానికరమైన పదార్థాలు మన శరీరంలోకి చేరి అనారోగ్య సమస్యలను కలిగిస్తాయి. అందుకే కోడి మెడను తినకూడదు. ఇ మోడీకి ట్రంప్ తాజా ఆఫర్..! సై అంటే మీ వాళ్ల జోలికి రాం..? చికెన్ తోక: చికెన్ తోకలో హానికరమైన బ్యాక్టీరియాలు, క్రిములు ఉంటాయి. ఇవి ఎంత ఉడికించినా నశించవు. ఈ క్రిములు మన శరీరంలోకి చేరి కొత్త ఆరోగ్య సమస్యలు తెస్తాయి. కాబట్టి ఈ భాగాన్ని తినకుండా ఉండటమే మంచిది. చికెన్ ఊపిరితిత్తులు: కోడిని కోసినప్పుడు ఊపిరితిత్తులను సాధారణంగా పడేస్తుంటారు. కానీ కొంతమంది వాటిని ఇష్టంగా తింటారు. నిపుణులు మాత్రం ఇవే చాలా ప్రమాదకరమని చెబుతున్నారు. ఎందుకంటే, వీటిలో అత్యంత హానికారకమైన క్రిములు ఉంటాయట. వీటిని తినడం వలన ప్రమాదకరమైన వ్యాధులు వచ్చే అవకాశం ఉందని అంటున్నారు. అందుకే, వాటిని తినకుండా ఉండటమే మంచిది. చికెన్ చర్మం: చికెన్ చర్మంలో కొవ్వు ఎక్కువగా ఉంటుంది. ఇది ఆరోగ్యానికి హాని చేస్తుంది. ముఖ్యంగా గుండె సంబంధిత సమస్యలు ఉన్నవారు చికెన్ చర్మానికి దూరంగా ఉండాలి.



# బ్యాడ్ కొలెస్ట్రాల్ డేంజర్ బెల్స్ మోగిస్తుందని చెప్పే ప్రమాదకర లక్షణాలివే!



చెడు ఆహారపు అలవాట్లు, చెడు జీవన శైలి కారణంగా మన శరీరంలో చెడు కొలెస్ట్రాల్ తయారవుతుంది. రక్తనాళాలలో పేరుకుపోయే చెడు కొలెస్ట్రాల్ ను పట్టించుకోకపోతే బ్లాకేజ్ ముప్పు పెరుగుతుంది. మన గుండె ఆరోగ్యం దెబ్బతింటుంది. ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా ప్రాణాలకే ప్రమాదం వాటిల్లే అవకాశం ఉంది. కొలెస్ట్రాల్ ప్రమాదకర లక్షణాలు మన శరీరంలో చెడు కొలెస్ట్రాల్ ఏ మేరకు ఉంది తెలుసుకోవడానికి కొలెస్ట్రాల్ స్థాయిలు ఎక్కువగా ఉన్నవారిలో కొన్ని ప్రమాదకర లక్షణాలు కనిపిస్తాయి. ఈ లక్షణాలను గమనించినట్లయితే కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉన్నదని నమ్మి కచ్చితంగా వైద్యున్ని సంప్రదించాల్సిందే. ఇక ఆ లక్షణాలు ఏమిటో తెలుసుకుందాం. రఘురామ కేసులో మరో కీలక పరిణామం-హైకోర్టు తీర్పుపై సుప్రీం స్టే..! కొలెస్ట్రాల్ ఎలా ఉంది ఇలా తెలుసుకోవాలి సహజంగా కొలెస్ట్రాల్ గురించి తెలుసుకోవాలని భావించేవారు ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకోవాలి. 45 సంవత్సరాల వయసు వచ్చేవరకు ప్రతి ఐదేళ్లకోసారి వైద్య పరీక్షలు చేయించుకోవాలి. ఇక ఆ తర్వాత 45 ఏళ్లు దాటాక ప్రతి రెండేళ్లకు వైద్య పరీక్షలు చేయించుకోవాలి. లిపిడ్ ప్రొఫైల్ టెస్ట్ చేయించుకోవాలి. ఇక ఈ పరీక్షలు ఏమీ లేకుండానే కొలెస్ట్రాల్ గురించి తెలిపే కొన్ని సంకేతాలు మన శరీరంపైన కూడా కనిపిస్తాయి. కళ్ళపై మచ్చలు ఉన్నాయా? కళ్ళపై పసుపు రంగు మచ్చలు వస్తే శరీరంలో కొలెస్ట్రాల్ లెవెల్స్ అధికంగా ఉన్నట్టు అర్థం. కంటి రెప్ప పై భాగంలో కానీ కింది భాగంలో కానీ పసుపు రంగులో కొవ్వు పేరుకుని మచ్చ కనిపిస్తుంది. ఇక రెండవది కాళ్లలో నొప్పులు కనిపిస్తాయి. తరచూ అదేపనిగా కాలి మడమల్లో తీవ్రమైన నొప్పి కలుగుతుంటే కొలెస్ట్రాల్ అధికంగా ఉందనే అర్థం. అయితే ఈ నొప్పి కాసేపు విశ్రాంతి తీసుకుంటే తగ్గుతుంది. మళ్ళీ వస్తుంది. కొలెస్ట్రాల్ ఉన్నవారిలో ఈ ప్రమాదకర సంకేతాలు ఇక కొలెస్ట్రాల్ విపరీతంగా ఉన్న వారిలో కొంతమంది నడిచేటప్పుడు బ్యాలెన్స్ కోల్పోతారు. తడబడుతున్నట్లుగా నడుస్తారు. ఈ పరిస్థితినీ తేలికగా తీసుకోకూడదని ఇది చాలా ప్రమాదకరమని అంటున్నారు వైద్య నిపుణులు. ఇక కొంతమందిలో కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉంటే చర్మం పైన పొక్కులు రావడం, దద్దుర్లు వంటివి రావడం జరుగుతూ ఉంటుంది. ముఖ్యంగా ఇవి కీళ్లు, మోకాళ్లు మరియు జాయింట్లలో కనిపిస్తాయి."రోగనిరోధక శక్తి ఎక్కువగా ఉండే బ్లడ్ గ్రూప్ ఏదో తెలుసా?" ఛాతీలో ఇలా ఉంటుందా ? కళ్ళలో తెల్లని చారలు వస్తున్నాయా? కొలెస్ట్రాల్ అధికంగా ఉన్నవారిలో ఛాతిలో నొప్పి విపరీతంగా వస్తుంది. ఒకవేళ అలా వస్తే గుండె సంబంధిత సమస్యగా భావించి వైద్యులను సంప్రదించాలి. ఇంకా బ్యాడ్ కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉన్నవారిలో కనిపించే మరో ప్రమాదకరమైన లక్షణం కళ్ళల్లో తెల్లని చారలు రావడం.. కంటి చుట్టూ లేదా కంట్లో తెలుపు చారలు కనిపిస్తే అది మన శరీరంలోని కొలెస్ట్రాల్ కు అద్దం పడుతుంది. బ్యాడ్ కొలెస్ట్రాల్ ఎక్కువ ఉందని చెప్పే లక్షణాలివే.. జాగ్రత్త ఈ లక్షణాలను ఏమాత్రం నిర్లక్ష్యం చేయవద్దని కొలెస్ట్రాల్ అధికంగా ఉంటే ఈ పరిస్థితి ఉంటుందని వైద్యులు చెబుతున్నారు. అందుకే బ్యాడ్ కొలెస్ట్రాల్ విషయంలో ఎప్పటికప్పుడు పరీక్షలు చేయించుకుంటూ కొలెస్ట్రాల్ ని కంట్రోల్ చేసే లాగా మెడిసిన్స్ తీసుకోవడంతో పాటు జీవన శైలిని మార్చుకోవాలి.

# టాబ్లెట్లు వేసుకుంటున్నారా? ఈ ఒక్క పనిమాత్రం చేయొద్దు

ఈ రోజుల్లో టాబ్లెట్లు వేసుకోని వ్యక్తి లేడు అంటే అతిశయోక్తి కాదు. చిన్న తలనొప్పి నుంచి పెద్ద పెద్ద జబ్బుల వరకు దాదాపుగా అందరూ ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం గుప్పెడు టాబ్లెట్లు వేసుకోవాల్సిందే. మరికొందరైతే చిన్న చిన్న వాటికి కూడా అనవసరంగా టాబ్లెట్లు వేసుకుంటూ అనవసరమైన అనారోగ్యాన్ని కొనితెచ్చుకుంటున్నారు. టాబ్లెట్లు వేసుకునే సమయంలో తీసుకోవాల్సిన పదార్థాలు, తీసుకోకూడని పదార్థాలు ఉన్నాయి. తీసుకోకూడని పదార్థాలు ఏమిటనేది తెలుసుకుందాం. తీసుకోకూడనివి ఆల్కహాల్... ఆల్కహాల్ టాబ్లెట్ల ప్రభావానికి ఆటంకం కలిగిస్తుంది మరియు దుష్ప్రభావాల ప్రమాదాన్ని పెంచుతుంది. కొన్ని సందర్భాల్లో, ఇది ప్రాణాంతకం కావచ్చు. ద్రాక్షరసం... గ్రేప్‌ఫ్రూట్ జ్యూస్‌లోని కొన్ని పదార్థాలు కొన్ని రకాల టాబ్లెట్ల పనితీరును ప్రభావితం చేస్తాయి, వాటిని ఎక్కువ లేదా తక్కువ ప్రభావవంతంగా చేస్తాయి. పాలు... పాలు కొన్ని రకాల టాబ్లెట్ల శోషణను తగ్గిస్తాయి, వాటిని తక్కువ ప్రభావవంతంగా చేస్తాయి. కొన్ని ఆహారాలు... కొన్ని ఆహారాలు, ముఖ్యంగా కొవ్వు అధికంగా ఉండే ఆహారాలు, కొన్ని రకాల టాబ్లెట్లు శోషణను తగ్గిస్తాయి. ఇతర టాబ్లెట్లు... మీరు తీసుకుంటున్న ఇతర టాబ్లెట్ల గురించి మీ డాక్టర్‌కు చెప్పడం చాలా ముఖ్యం, ఎందుకంటే కొన్ని కలయికలు ప్రమాదకరమైనవి కావచ్చు. మెడిసిన్స్ వేసుకోవడానికి అవసరమైన సలహాలను కచ్చితంగా వైద్యులను అడిగి తెలుసుకోవాలి. మోడీకి ట్రంప్ తాజా ఆఫర్..! సై అంటే మీ వాళ్ల జోలికి రాం..? తీసుకోవాల్సినవి నీరు... టాబ్లెట్లు వేసుకోవడానికి నీరు ఉత్తమమైనది. ఇది టాబ్లెట్లను సులభంగా మింగడానికి, కడుపులో కరగడానికి సహాయపడుతుంది. ఆహారం...




కొన్ని టాబ్లెట్లను ఆహారంతో తీసుకోవాలని డాక్టర్ సిఫార్సు చేస్తారు. ఇది కడుపులో చికాకును నివారించడానికి సహాయపడుతుంది. పానీయాలు... కొన్ని రకాల టాబ్లెట్లను జ్యూస్ లేదా పాలతో తీసుకోవచ్చు. అయితే దీనిపై వైద్యులతో, ఫార్మసిస్టులతో మాట్లాడి నిర్ణయం తీసుకోవాలి. కొన్ని టాబ్లెట్లను ఆహారంతో లేదా తిన్న వెంటనే తీసుకోవాలి. ఇది కడుపులో చికాకును నివారించడానికి, టాబ్లెట్ యొక్క శోషణను మెరుగుపరచడానికి సహాయపడుతుంది. మరికొన్ని టాబ్లెట్లను ఆహారానికి కనీసం ఒక గంట ముందు లేదా రెండు గంటల తర్వాత తీసుకోవాలి. ఇది టాబ్లెట్ యొక్క శోషణను పెంచడానికి సహాయపడుతుంది.

# పంచదారకు బదులుగా బెల్లం తీసుకుంటున్నారా? ఇది తెలుసుకోండి

ప్రస్తుత రోజుల్లో చాలామంది పంచదార వాడకం తగ్గించేస్తున్నారు. మధుమేహానికి భయపడటంతోపాటు పంచదార తింటే అనేక అనారోగ్యాలు కలుగుతాయనే భయంతో సాధ్యమైనంతవరకు పంచదారకు, పంచదారతో చేసిన తీపి పదార్థాలకు దూరంగా ఉంటున్నారు. దీనికి ప్రత్యామ్నాయంగా బెల్లం వాడుతున్నారు. బెల్లం కూడా తెల్లగా ఉంటోంది. అలా కాకుండా రంగులేని బెల్లం వాడాలని నిపుణులు సూచిస్తున్నారు. పంచదారకన్నా బెల్లంలో పోషకాలు ఎక్కువగా ఉంటాయి. శరీరానికి అవసరమైన శక్తిని అందిస్తుంది. బెల్లం తినడం వల్ల కలిగే ప్రయోజనాలు రోగ నిరోధక శక్తి పెరుగుతుంది... బెల్లంలో యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉండటం వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. జీర్ణక్రియ మెరుగుపడుతుంది... బెల్లం జీర్ణక్రియను మెరుగుపరిచి మలబద్ధకం నుంచి ఉపశమనం కలిగిస్తుంది. రక్తహీనతను నివారిస్తుంది... బెల్లంలో ఐరన్ పుష్కలంగా ఉండటం వల్ల రక్తహీనతను నివారిస్తుంది. ఎముకలు బలపడతాయి... బెల్లంలో కాల్షియం ఉండటం వల్ల ఎముకలు బలపడతాయి. శక్తిని ఇస్తుంది... బెల్లంలో ఐరన్, కాల్షియం, జింక్ వంటి ముఖ్యమైన ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరానికి శక్తిని ఇస్తాయి. కాలేయాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది... బెల్లంలో డిటాక్సిఫైయింగ్ గుణాలు ఉన్నాయి. దీన్ని



తినడం వల్ల కాలేయం కూడా ఆరోగ్యంగా ఉంటుంది. మోడీకి ట్రంప్ తాజా ఆఫర్..! సై అంటే మీ వాళ్ల జోలికి రాం..? పంచదార కంటే బెల్లం ఎందుకు మంచిది? సహజ తీపి... బెల్లం సహజంగా తయారయ్యే తీపి పదార్థం. దీని తయారీలో ఎలాంటి రసాయనాలు వాడరు. పోషకాలు ఎక్కువ... బెల్లంలో పంచదార కంటే ఎక్కువ పోషకాలు ఉంటాయి. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది... బెల్లం గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. అందువల్ల ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నెమ్మదిగా పెంచుతుంది. జీర్ణక్రియకు మేలు చేస్తుంది... బెల్లం జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది.




# నేటి నుండి ఆహాలో స్ట్రీమ్ కానున్న "కాఫీ విత్ ఏ కిల్లర్"

ఆర్ పి పట్నాయక్ కథ రచనా దర్శకత్వంలో సెవెన్ హిల్స్ ప్రొడక్షన్స్ బ్యానర్ పై సతీష్ నిర్మాతగా ఆహా ఓటిటిలో నేటి నుండి ప్రేక్షకులకు అందుబాటులో ఉండనున్న చిత్రం "కాఫీ విత్ ఏ కిల్లర్". టెంపర్ వంశీ, శ్రీనివాసరెడ్డి, సత్యం రాజేష్, రవిబాబు, అంబటి శ్రీను, శ్రీరాప, జెమిని సురేష్ తదితరులు కీలకపాత్ర పోషిస్తున్న ఈ చిత్రం క్రైమ్ జోనర్ లా అనిపిస్తుంది. అనుష్ గోరక్ ఈ చిత్రానికి డిఓపి, ఎడిటర్, డిఐ గా వ్యవహరించగా తిరుమల  డైలాగులు రాశారు. నేటి నుండి ఆహాలో స్ర్కీన్ స్ట్రీమ్ కానున్న సందర్భంగా ఈ చిత్ర యూనిట్ మీడియా సమావేశం ఏర్పాటు చేసి ఈ విధంగా స్పందించారు. ఈ సందర్భంగా నటుడు అంబటి శ్రీను మాట్లాడుతూ... "అందరికీ నమస్కారం. ఈ చిత్రం చాలా అద్భుతంగా ఉండబోతుంది. మంచి కాఫీ తాగే ఫీల్ కలిగిస్తుంది. ఈ చిత్రంలో నాకు మంచి పాత్రను ఇచ్చిన ఆర్ పి పట్నాయక్ గారికి నా కృతజ్ఞతలు. ఆయన అంటే నాకు ఎంతో అభిమానం. నేను ఆయన పాటలకు వీరాభిమానిని. ఆర్ పి పట్నాయక్ గారి అభిమానులు ఆయన నుండి ఒక యూత్ ఫుల్ లవ్ స్టోరీ రావాలని కోరుకుంటున్నారు. అలాగే ఈ చిత్రం నిర్మాత సతీష్ గారికి, గౌతం పట్నాయక్ గారికి నా కృతజ్ఞతలు. ఈ సినిమాలో నటించిన నటీనటులు ఎవరికీ కూడా ఈ చిత్ర కథ ఏంటి అనేది తెలీదు. కాబట్టి చిత్రాన్ని అందరూ తప్పకుండా ఆహ్వానం చూసి ఎంజాయ్ చేయండి" అన్నారు. నటి శ్రీరాప మాట్లాడుతూ... "మీడియా వారికి పెద్దలకు అందరికీ నమస్కారం. కాఫీ విత్ ఏ కిల్లర్ సినిమా గురించి మాట్లాడాలి అంటే ముందుగా నేను గౌతమ్ గారి గురించి మాట్లాడాలి. ఆయన ఈ చిత్రానికి ఎంత ముఖ్యమైన వ్యక్తి. నాకు ఈ చిత్రంలో నటించే అవకాశం ఇచ్చిన వారికి నా కృతజ్ఞతలు. అలాగే ఆర్ పి పట్నాయక్ గారు అంటే తెలియని వారు లేరు. ఆయన సంగీత దర్శకుడుగా అలాగ దర్శకుడిగా ఎంతో మంచి పేరు ఉన్న వ్యక్తి. ఆయన దర్శకత్వంలో పనిచేయడం ఎంతో ఆనందంగా అనిపించింది" అన్నారు. నటుడు జెమిని సురేష్ మాట్లాడుతూ... "అందరికీ నమస్కారం. ఈ చిత్రంలో నటించిన నేను ఎంతో  అదృష్టంగా భావిస్తున్నాను. నేను ఈ చిత్రంలో కాఫీ షాప్ మేనేజర్ పాత్ర పోషిస్తున్నాను. సినిమా అంతా నా చుట్టూ తిరుగుతూనే ఉంటుంది. ఈ సినిమాలో కిల్లర్ ఎవరు? ఎవరిని చంపుతాడు? అనే విషయాలు తెలుసుకోవాలంటే ఖచ్చితంగా ఆహాలో ఈ చిత్రాన్ని చూడాల్సిందే. ఈ చిత్రం ఎంతో ప్రత్యేకం. తెలుగు చిత్ర పరిశ్రమలో ఉన్న ఎంతో మంది కమెడియన్స్ అంతా కలిసి చాలా కాలం తర్వాత నటించిన చిత్రం. చిత్రంలో ప్రతి సీన్ ఎంటర్టైన్మెంట్ గా ఉంటుంది. చిత్రానికి సాంకేతిక బృందం ఎంతో ప్రత్యేకమైనది. ఈ చిత్రానికి పని చేసిన సాంకేతిక నిపుణులు అందరూ చాలా టాలెంటెడ్. ఈ రోజుల్లో ఒక సినిమా తీసి బయటికి వెళ్లాలంటే ఎంతో ఛాలెంజ్ అయిపోయింది. అటువంటి పరిస్థితుల్లో సతీష్ గారు ఈ చిత్రాన్ని నిర్మించి ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తున్నారు. ఈ చిత్రంలో నా పాత్ర మీకు గుర్తుండిపోతుంది. అలాగే ఎన్నో మంచి సినిమాలు అందిస్తున్న ఆహాలో ఈ చిత్రం ఇంకా మంచి సినిమాగా నిలిచిపోతుంది. ఈ చిత్ర టీం అందరికీ నా ధన్యవాదాలు" అన్నారు. నిర్మాత సెవెన్ హిల్స్ సతీష్ మాట్లాడుతూ... "మా ఆహ్వానాన్ని మన్నించి ఇక్కడికి వచ్చిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు. ఒక మంచి సినిమా చేశాము. అందరికీ ఎంతో ఇష్టమైన సంగతి దర్శకుడు అలాగే ప్రతిసారి ప్రత్యేకమైన చిత్రాలతో ప్రేక్షకులకు ముందుకు వచ్చే దర్శకుడు ఆర్పి పట్నాయక్ గారు. ఆయన చేసిన చిత్రం ఈ "కాఫీ విత్ ఏ కలర్" నేటినుండి ఆహాలో స్ర్కీన్ అవుతుంది. రెండు గంటలపాటు మిమ్మల్ని ఎక్కడికి కదలకుండా చేసే ఒక ప్రత్యేకమైన చిత్రంగా ఉ





ఒడబోతుంది. తిరుమల నాగ్ డైలాగ్స్ చాలా బాగుంటాయి. శ్రీనివాస్ రెడ్డి గారి పాత్ర ఎంతో అద్భుతంగా ఉండబోతుంది. ఈ చిత్రానికి సాంకేతిక బృందం చాలా కష్టపడి పనిచేశారు. ఈ చిత్రం ప్రేక్షకులు అందరికీ నచ్చుతుందని అనుకుంటున్నాను ఎందుకంటే సినిమా అంటే పాటలు, యాక్షన్ వంటి సీన్లతో ఉండేలా కాకుండా ఒక కాన్సెప్ట్ ని కథగా అనుకుని సినిమాగా తీసే ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నాము. ఈ సినిమాను మా సెవెన్ హిల్స్ ప్రొడక్షన్స్ లో నిర్మించినందుకు ఆర్ పి పట్నాయక్ గారికి ధన్యవాదాలు. ఈ చిత్రం ఆహాలు స్ట్రీమ్ అవుతుంది. అందరూ ఆదరిస్తారని కోరుకుంటున్నాను" అన్నారు. నటుడు టెంపర్ వంశీ మాట్లాడుతూ... "అందరికి నమస్కారం. ఆర్ పి గారు నన్ను ముఖ్య పాత్రలో ఒక సినిమా చేస్తున్నాము అని చెప్పగానే నేను నిజంగా ఆశ్చర్యపోయాను. నన్ను పెట్టి సినిమా తీయడం ఏంటి అని. ఆయన ఆలోచన చెప్పిన తర్వాత నాకు ఎంతో ఎక్సైట్ గా అనిపించింది. ఈ చిత్రానికి పనిచేసిన వారందరితో పనిచేయడం నాకు చాలా ఆనందంగా అనిపించింది. నిజానికి నేను ఆర్పి పట్నాయక్ గారికి అభిమానిని. నాకు సినిమాలో ఈ అవకాశం ఇచ్చినందుకు చాలా థాంక్స్. గౌతమ్ గారికి, సెవెన్ హిల్స్ సతీష్ గారికి నా ప్రత్యేక ధన్యవాదాలు. చత్ర బంధం అందరికీ కృతజ్ఞతలు. అందరూ తప్పకుండా ఆహాలో ఈ చిత్రాన్ని చూడండి" అన్నారు. నటుడు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... "ఇక్కడికి వచ్చిన ప్రతి ఒక్కరికి నా నమస్కారం. ఈ చిత్రంలో ప్రతి పాత్ర వంశీ గారి చుట్టూ తిరుగుతూ ఉంటుంది. నటించిన ప్రతి ఒక్కరూ కీలక పాత్రే. చిత్రంలో నా పేరు పోతన. సినిమాలో డైలాగ్స్ గాని కాన్సెక్టు గాని ఎంతో ప్రత్యేకంగా ఉంటాయి. కొన్ని కథల్లో మధ్య జరిగే కథలా ఈ చిత్రం ఉండబోతుంది. ఆర్ పి పట్నాయక్ గారి చిత్రంలో పనిచేయడం చాలా ఆనందకరం. ఈ చిత్రానికి సాంకేతిక బృందం ప్రత్యేకమైనది. నిర్మాత సెవెన్ హిల్స్ సతీష్ గారు మమ్మల్ని ఎటువంటి ఇబ్బంది పెట్టకుండా చాలా ప్రశాంతంగా సినిమా వచ్చేలా చేశారు. మీరు ముందు ముందు ఎంతో ఉన్నత స్థాయికి వెళ్ళాలి. చిత్రంలో నటించిన నటీనటులతో పనిచేయడం సంతోషకరం. ఈ చిత్రం ఆహాలో స్టీమ్ అవుతుంది. నీ చిత్రాన్ని చూసి ప్రేక్షకులంతా ఎంతో ఎంజాయ్ చేస్తారు.  ప్రతి సీన్ లోను ట్విస్టులు ఉంటాయి. డబ్బింగ్ కూడా ఎంతో బాగా వచ్చింది. ఆర్ బి గారితో పని చేయడమే కాదు ఆయన దగ్గర ఉండటం కూడా ఎంతో ఆనందకరం. నా స్నేహితుడు సత్యం రాజేష్ తరపున కూడా మీ అందరికీ ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. ఈ చిత్రం ఆహాలో స్ట్రీమ్ అవుతుంది. డైలాగ్ తిరుమల నాగ్ గారితో కలిసి నేను గతంలో పనిచేశాను. ఆయన రేటింగ్స్ ఎంత బాగుంటాయో నాకు తెలుసు. కొలత కొలిసినట్లుగా డైలాగ్స్ రాస్తారు" అన్నారు. చిత్ర దర్శకుడు ఆర్ పి పట్నాయక్ మాట్లాడుతూ... "ఇక్కడికి వచ్చిన అందరికీ నా థాంక్స్. ముందుగా ఈ సినిమా ఆహాలో విడుదల కావడానికి కారణమైన సాయి రాజేష్ గారికి థాంక్స్ చెప్పాలి. అందరి ఆలోచనలు ఎక్కడ ఆగిపోతాయో మన ఆలోచన అక్కడ మొదలవ్వాలి కానీ నేను ఆనందిస్తాను. హీరో హీరోయిన్ లేకుండా ఒక సినిమా తీయాలి అంటే ఎలా అని ఆలోచనతో ఈ కథ మొదలైంది. కథ హీరో అయితే ఎలా ఉండబోతుంది అని ఈ కథ రాశాము. ఈ చిత్రానికి పనిచేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. ఈ సినిమాను మొత్తం దగ్గరుండి చూసుకున్నది మా అన్నయ్య గౌతమ్ పట్నాయక్ గారు. ఈ చిత్రంలోని కీలక పాత్ర విషయానికి వస్తే నాకు వంశీ మాత్రమే కచ్చితంగా ఈ కథకు, పాత్రకు పర్ఫెక్ట్ అని అనిపించింది. వేరే ఎవరిని నేను ఆ పాత్రలో ఊహించుకోలేకపోయాను. జెమిని సురేష్ క్యారెక్టర్ ప్రత్యేకమైనది. నా ఆలోచనలు అర్థం చేసుకునే తిరుమల నాగ్ కలిసి ఈ చిత్రం కోసం పని చేశాను. డిఓపి అనూష్ ఎంతో సౌమ్యుడు. ఎంతో టాలెంట్ ఉన్న వ్యక్తి. చిత్రంలో నటించిన నటీనటుల క్యారెక్టర్లు చూస్తే కొన్ని ఎంతో ప్రత్యేకంగా అలాగే కొత్తగా ఉంటాయి. శ్రీనివాస్ రెడ్డి గారికి ఆయన కాకుండా ఇంకా ఎవరు అంత బాగా చేయలేరు అన్నట్లు వచ్చింది. ఆయన టైమింగ్ ప్రత్యేకం అని చెప్పుకోవాలి. ఈ చిత్రం ఎంతో శ్రద్ధగా టీమ్ అంతా కలిసి టీం వర్క్ గా చేసాము. సినిమాలో హీరో హీరోయిన్ ఉండరు కానీ విలన్ ఉంటాడు. ఈ సినిమాను ఎంతోమంది థియేటర్లో విడుదల చేయమని నన్ను అడిగారు కానీ నేను ఈ సినిమా ఖచ్చితంగా ఓటిటి లోనే విడుదల కావాలి అని పట్టు పట్టి ఆహాలో విడుదల చేస్తున్నాము. నిర్మాత సెవెన్ హిల్స్ సతీష్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు. ఆయన త్వరలోనే పెద్ద నిర్మాతల స్థాయికి చేరతారు. మా డైరెక్షన్ టీం 24 గంటలు అందుబాటులో ఉంటూ ఎంతో కష్టపడి పని చేశారు. చివరిగా యాంకర్ గీతా గారికి ప్రత్యేక ధన్యవాదాలు. ఆమె మా రైటింగ్ టీమ్ లో కూడా ఉంటారు" అంటూ ముగించారు.రవి బాబు , శ్రీనివాస్ రెడ్డి , శ్రీ రాపాక , జెమిని సురేష్, సత్యం రాజేష్, టెంపర్ వంశీ స్టోరీ – స్ర్కీన్ ప్లే – డైరెక్టర్: ఆర్ పి పట్నాయక్ ప్రొడ్యూసర్ : సెవెన్ హిల్స్ సతీష్  ప్రెజెంట్స్: షేక్ ఖాజా , మొహియుద్దీన్ భాష కో – ప్రొడ్యూసర్ : ఐ వెన్నదరి డైలాగ్స్ : తిరుమలనాగ్ క్రియేటివ్ హెడ్ : గౌతం పట్నాయక్ ఎడిటర్ : అనీష్ గోరఖ్ పిఆర్ఓ : మధు వీఆర్ డిజిటల్ మీడియా : డిజిటల్ దుకాణం

# సాకి కోసం సింపుల్ గా సమంత




ఏ మాయ చేశావే సినిమాతో సినీ పరిశ్రమకు ఎంట్రీ ఇచ్చిన సమంత రూత్ ప్రభు మొదటి సినిమాతోనే మంచి నటిగా పేరు తెచ్చుకోవడంతో పాటూ ఎంతో మంది ప్రేక్షకుల్ని తన అభిమానులుగా మార్చుకుంది. ఆ సినిమా హిట్ అవడం దానికి అదృష్టం కూడా కలిసి రావడంతో సమంత తక్కువ కాలంలోనే స్టార్ హీరోయిన్ గా మారింది.  స్టార్ హీరోలందరి సరసన నటించిన సమంత నాగచైతన్యను ప్రేమించి పెళ్లి చేసుకుని, కొంత కాలం తర్వాత పరస్పర ఒప్పందంతో అతని నుంచి విడాకులు తీసుకుంది. ఇదిలా ఉంటే సమంత సినిమాలతో పాటూ కొన్ని వ్యాపార సంస్థలు కూడా నడుపుతున్న విషయం తెలిసిందే. ఏకామ్ అనే ప్రీ స్కూల్ తో పాటూ సాకి అనే ఫ్యాషన్ బ్రాండ్ ను మొదలుపెట్టి సక్సెస్‌ఫుల్ గా రన్ చేస్తోంది. టైమ్ లో ఈ క్లాత్ బ్రాండ్ ను స్టార్ట్ చేసిన సమంత దాని కోసం ఎన్నో కలలు కని మరీ సాకిని మొదలుపెట్టినట్టు గతంలో చెప్పిన విషయం తెలిసిందే. అయితే ఈ సాకికి బ్రాండ్ అంబాసిడర్ గా కూడా తానే వ్యవహరిస్తోంది. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండే సమంత ఎప్పటికప్పుడు తనకు, సాకికి సంబంధించిన విషయాలను వెల్లడిస్తూ ఉంటుంది. తాజాగా సాకికి సంబంధించిన వర్క్ డే అంటూ ఇన్‌స్టాలో ఒక ఫోటోను షేర్ చేసింది సమంత. ఆ ఫోటోలో సమంత చాలా సింపుల్ గా కుర్తా, కింద లూజ్ ప్యాంట్ ధరించి చాలా నార్మల్ హెయిర్ స్టైల్ తో చేతిలో కొన్ని డైరీలను పట్టుకుని ఉంది. ఇక కెరీర్ విషయానికొస్తే సమంత రీసెంట్ గా సిటాడెల్ వెబ్ సిరీస్‌తో ప్రేక్షకుల ముందుకొచ్చింది. తెలుగులో బంగారం సినిమాను సొంత బ్యానర్ లో అనౌన్స్ చేసిన సమంత ఇప్పటివరకు దాని గురించి మళ్లీ అప్డేట్ ఇవ్వలేదు.





# కొత్త హీరోయిన్‌కు ఇంటి భోజనం రుచి చూపించిన ప్రభాస్ ఈ సందర్బంగా కొత్త హీరోయిన్

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ఏ సినిమా చేస్తున్నా సరే సెట్ లో విందు భోజనం ఉండాల్సిందే. డార్లింగ్ తో నటించిన ఎంతోమంది నటీనటులు ఆయన ఇంటి నుంచి వచ్చే భోజనం గురించి కథకథలుగా చెప్పారు. కొందరు తిన్న వెంటనే సోషల్ మీడియాలో చెప్తే, మరికొందరు మాత్రం ఇంటర్వ్యూల్లో ఆ విందు భోజనం గురించి చెప్తూ ఉంటారు. ఫ్పుడుఫౌజీ హీరోయిన్ ఇమాన్వీ ఇస్మాయెల్ కూడా జాయినైంది. హను రాఘవపూడి దర్శకత్వంలో ప్రభాస్ చేస్తున్న ఫౌజీ(వర్కింగ్ టైటిల్)లో ఇమాన్వీ హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆ సినిమాకు సంబంధించిన షూటింగ్ హైదరాబాద్‌లోని రామోజీ ఫిల్మ్ సిటీలో జరుగుతోంది. ఇమాన్వీకి ప్రభాస్ తన ఇంటి భోజనం రుచి చూపించాడు. ఈ విషయాన్ని స్వయంగా ఇమాన్వీ తన ఇన్‌స్టాలో షేర్ చేస్తూ ఇంతటి రుచికరమైన మంచితనానికి థాంక్యూ ప్రభాస్ అంటూ భోజనం ఫోటోతో పాటూ నోట్లో నీళ్లూరుతున్న ఎమోజీని పోస్ట్ చేసింది. ఆ ఫోటో చూసిన అందరికీ ఇప్పుడు నోట్లో నీళ్లూరుతున్నాయి. ప్రభాస్ ఇంటి భోజనానికి సపరేట్ ఫ్యాన్ బేస్ ఉంది. ఇప్పుడు ఇమాన్వీ కూడా ఆ ఫ్యాన్ క్లబ్ లో జాయినైంది. ప్రభాస్ సినిమా షూటింగ్ హైదరాబాద్‌లో ఉంటే తప్పకుండా ఆయనకు ఇంటి నుంచి భోజనం రావాల్సిందే.



అయితే ప్రభాస్ ఇంటి నుంచి కేవలం ఆయన కోసం మాత్రమే కాకుండా తనతో పాటూ మరో 15 మందికి సరిపోయే విధంగా పది పదిహేను రకాల వంటకాలు ప్రతీ రోజూ ఆ క్యారేజ్ లో వస్తాయట. ఇక ఫౌజీ విషయానికొస్తే ప్రభాస్, హను రాఘవపూడి కాంబినేషన్ లో వస్తున్న ఈ సినిమా 1970ల కాలం నాటి పీరియాడిక్ డ్రామాగా రూపొందుతుంది.

Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**